## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి: 1, సంచిక: 50 | volume: 1, Issue:50 | మంగళవారం 16 సెప్టెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## గ్రామాల్లో ఎల్ఈడీ వీధి దీపాలపై పక్కాగా పర్యవేక్షణ ఉండాలి



- గ్రామాల్లో అవసరమైనన్ని కొత్త ఎల్ఈడీ లైట్లు అమర్చండి...
- జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌కు ఈ బాధ్యతలు అప్పగించండి...
- నిర్వహణకు టెండర్లు పిలవాలని అధికారులకు ఆదేశం...
- ఎల్ఈడీ లైట్ల తయారీలో పేరొందిన కంపెనీలను ఆహ్వానించండి...
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి...

రాష్ట్ర మంతా ఎల్ఈడీ వీధి దీపాలపై పక్కాగా పర్యవేక్షణ ఉండాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అన్ని గ్రామాల్లో వీధి దీపాల ఏర్పాటు, వాటి నిర్వహణ బాధ్యతలను సర్పంచులకే అప్పగించాలని చెప్పారు. గ్రామాల్లో అవసరమైనన్ని కొత్త ఎల్ఈడీ లైట్లను అమర్చటంతో పాటు వాటిని సమర్థంగా నిర్వహించే అధికారం గ్రామ పంచాయతీల పరిధిలోనే ఉండాలని స్పష్టం చేశారు.పంచాయతీ రాజ్, మున్సిపల్, జీహెచ్ఎంసీ విభాగాలకు సంబంధించి ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వీధి దీపాలకు సంబంధించి గ్రామాల్లో ఇప్పటికే అందుబాటులో ఉన్న లైట్లు వెలుగుతున్నాయా లేదా, కొత్తగా ఎన్ని అవసరం ఉన్నాయో పక్కాగా అంచనా వేయాలని, ప్రతి పోల్ లెక్కించేలా సర్వే చేయాలని పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు.రాత్రి పూట ఎల్ఈడీ లైట్లు పని చేయటంతో పాటు పగటిపూట దుర్వినియోగం కాకుండా పర్యవేక్షణ ఉండాలని, అన్ని గ్రామాల ఎల్ఈడీ డ్యాష్‌బోర్డు మండల స్థాయిలో ఎంపీడీవో పర్యవేక్షణలో ఉండాలని చెప్పారు. జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌కు ఈ బాధ్యతలు అప్పగించాలన్నారు.

## తెలంగాణలో మరో మూడురోజులు వానలే..



తెలంగాణలో మరో మూడురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని.. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. బుధవారం సిద్దిపేట, రంగారావెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ, గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, వరంగల్‌తో పాటు పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట గ్రామంలో 24.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది.

## నాలాల్లో పడి గల్లంతైనవారికోసం గాలింపు

- ♦ అఫ్జల్‌సాగర్, వినోభా కాలనీలో పర్యటించిన హైడ్రా కమిషనర్...
- ♦ నాలాలపైన ప్రధాన ఆటంకాలను తొలగించేందుకు చర్యలు...



నాలాల్లో పడి ఆదివారం గల్లంతైన ముగ్గురి ఆచూకీ కోసం హైడ్రా ముమ్మరంగా గాలిస్తోంది. క్యాచ్‌పిట్లన్ని చోట్ల వెతుకుతోంది. ఆసిఫ్‌నగర్లోని అఫ్జల్ సాగర్ నాలాతో పాటు.. ముషీరాబాద్‌లోని వినోభానగర్ నాలా పరిసరాల్లో గాలింపు చర్యలను హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారు క్షేత్ర స్థాయిలో సోమవారం ఉదయం పరిశీలించారు. ప్రతి క్యాచ్‌పిట్‌ను తెరిచి చూసిన తర్వాత వెంటనే వాటిని మూసి వేయాలని హైడ్రా సిబ్బందిని ఆదేశించారు. గాలింపు చర్యలను మిగతా శాఖలతో కలిసి ముమ్మరం చేయాలని సూచించారు. హైదరాబాద్ కలెక్టర్ శ్రీమతి హరిచందన గారు కూడా అఫ్జల్ సాగర్ ప్రాంతంలో కమిషనర్‌తో పాటు గాలింపు చర్యలను పరిశీలించారు. ఆదివారం సాయంత్రం నుంచి రాత్రి వరకూ కురిసిన భారీ వర్షానికి ఆసిఫ్‌నగర్‌లోని అఫ్జల్ సాగర్ నాలాలో అక్కడే నివాసం ఉంటున్న మామ, అల్లుడు అర్జున్(26), రాము(25)తో పాటు.. ముషీరాబాద్‌లోని వినోభానగర్ నాలాలో దినేష్ అలియాస్ సన్నీ(26) గల్లంతైన విషయం విధితమే. సోమవారం కూడా గాలింపును హైడ్రా ముమ్మరం చేసింది. – నాలా ఆక్రమణలే ప్రమాదాలకు కారణం..నాలాల ఆక్రమణలే ప్రమాదాలకు కారణమని గాలింపు చర్యలను పరిశీలించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్‌గారు చెప్పారు. నాలాలను ఆక్రమించి నిర్మించడమే కాకుండా.. వాటి ప్రవాహాన్ని అశాస్త్రీయంగా దారి మళ్లించడంతో వరద సాఫీగా సాగడంలేదన్నారు. వరద ప్రవాహానికి ప్రధాన అడ్డంకిగా ఉన్న ఒకటి రెండు కట్టడాలనే తొలగిస్తామని.. మిగతా వారు ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని కమిషనర్ స్పష్టం చేశారు. నాలాల చెంతన పేదలే ఎక్కువ సంఖ్యలో నివసిస్తున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని.. తప్పనిసరై కూల్చి వేయాల్సి వస్తే వారికి ప్రత్యామ్నాయం ప్రభుత్వం చూస్తుందన్నారు. మిగతావారెవరూ ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. పేదల పట్ల ప్రభుత్వానికి ఆ సింపతీ ఉందని.. హైడ్రా కూడా అదే తీరుతో పని చేస్తున్నదని చెప్పారు.

## కుక్కల భయంతో ఇంటి మీదికి ఎక్కిన ఆవు





ఆదిలాబాద్ జిల్లా బోరజ్ మండలం నిరాల గ్రామంలో ఎవరూ ఊహించని సంఘటన జరిగింది. ఊర కుక్కలు తరమడంతో ఆవు పరుగు పరుగున వెళ్లి ఇల్లు ఎక్కి తనను తాను రక్షించుకుంది. ఆవును కిందికి దింపేందుకు స్థానికులు నానా తంటాలు పడ్డారు. ఆవు బరువుకు పైకప్పు కూలిపోతుందేమోనని ఆందోళన చెందారు. చాలాసేపు శ్రమించిన అనంతరం ఆవు ఎట్టకేలకు కిందికి దిగింది. కుక్కలు తరిమితే ఏ జంతువైనా ఎదరిస్తుంది. లేదా దూరం పరిగెత్తి ఎక్కడో చోట కనపడకుండా దాక్కుంటుంది. కానీ ఈ ఆవు మాత్రం విచిత్రంగా ఇల్లు ఎక్కడం స్థానికంగా ఆసక్తిగా మారింది. అయితే అంత పైకి అది ఎలా చేరిందో అన్నది అర్థం కాలేదు. ఇల్లు ఎక్కిన ఆవు దృశ్యాలను స్థానికులు ఫోన్‌లో రికార్డ్ చేయడంతో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.సాధారంగా మేకలు, కుక్కలు, పిల్లులు వంటి జంతువులు కొన్ని సందర్భాల్లో చెట్లు, గుట్టలు ఎక్కడం చూస్తుంటాం. అలాగే కిందకు దిగేందుకు అవి ఇబ్బంది పడుతుంటాయి. అలాంటిది ఒక ఆవు ఏకంగా ఇంటి పైకప్పు పైకి ఎక్కడం ఆశ్చర్యంగా మారింది. మరోవైపు ఆవు ఇంటి పైకి ఎక్కిన ఈ వీడియో క్లిప్‌ను చూసి సోషల్ మీడియా జనాలు ఆశ్చర్యపోతున్నారు.

## ఆదివాసీల ఆచారాలు దెబ్బతినకుండా గుడి ప్రాంగణాన్ని ఏర్పాటు చేస్తాం



వనదేవతలైన సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజుల ఆచారాలు దెబ్బ తినకుండా మేడారంలోని అమ్మవార్ల గద్దెలను సుందరంగా తీర్చిదిద్దుతామని, యుద్ధ ప్రాతిపదిక పై గుడి నిర్మాణ ఏర్పాట్లు చేసి భక్తులకు అందుబాటులో తేస్తామని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గిరిజనుల ఆచారాలు సాంప్రదాయాలు పూజార్ల అభిప్రాయం మేరకే నూతన గుడి నిర్మాణ ఏర్పాట్లు జరుగుతాయని ఆమె స్పష్టం చేశారు. సోమవారం ఎస్.ఎస్. తాడ్వాయి మండలం మేడారం లోని శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం ప్రాంగణం లో గిరిజన పూజారులు, ఆర్కిటిక్, దేవాదాయ అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. , ఎస్పీ డాక్టర్ శబరీష్ , పూజార్ల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు లతో కలిసి మంత్రి సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా పేరుందిన సమ్మక్క సారలమ్మ జాతరలో సేవ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని, గుడి ప్రాంగణాన్ని మార్పులు చేర్పులు చేయడంలో గత కొద్ది రోజులుగా పూజారులతో సమావేశం అవుతున్నామని అన్నారు. సమ్మక్క సారలమ్మ పగిడిద్దరాజు, గోవిందరాజు గోత్రాల ప్రకారం గుడి నిర్మాణ ఏర్పాట్లు జరుగుతాయని, దీనిపై గతంలోనే ముఖ్యమంత్రి సమక్షంలో సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఆ సందర్భంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంత డబ్బు ఖర్చుయినా వెయ్యి సంవత్సరాలు పాటు నిలిచిపోయేలా నిర్మాణం ఏర్పాట్లు జరగాలని ఆదేశించారని, గుడి గొప్పతనం తో పాటు భక్తుల విశ్వాసం పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారని తెలిపారు. సమ్మక్క సారలమ్మ పై అపారమైన నమ్మకం ఉన్న రేవంత్ రెడ్డి మా ప్రభుత్వం అధికారం రావడానికి పాదయాత్ర అమ్మవారి సన్నిధి నుండే ప్రారంభించారని, తల్లుల దీవెనల కోసం జాతరకు ముందు జాతర సమయంలో అమ్మవార్ల ఆశీస్సుల కోసం మేడారం రానున్నారని అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీవో వెంకటేష్, ఈ ఓ వీరస్వామి, గిరిజన పూజారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఆత్మహత్య యత్నానికి పాల్పడిన వృద్ధుడు..!



– కొడుకు, కోడలు పోషించడం లేదని మనస్తాపానికి గురై..

రాజన్న సిరిసిల్ల: కొడుకు, కోడలు పోషించడం లేదని మనస్తాపానికి గురైన ఓ వృద్ధుడు ఆత్మహత్యాయత్నం చేశాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా, రుద్రంగి మండలానికి చెందిన అజ్మీరా విఠల్ అనే వ్యక్తి సిరిసిల్ల కలెక్టరేట్ కార్యాలయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో విఠల్ తన భార్య విరవ్వతో కలిసి కలెక్టరేట్‌కు వచ్చాడు. తన కుమారుడు నరేష్ నాయక్, కోడలు తమను సరిగా పోషించడం లేదని, ఉన్న భూమిని కూడా వారే సాగు చేసుకుంటూ తమకు అన్నం పెట్టడం లేదని కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు.ఈ క్రమంలోనే, మనస్తాపానికి గురైన విఠల్ అక్కడే పురుగుల మందు తాగాడు. వెంటనే అప్రమత్తమైన అధికారులు అతడిని చికిత్స నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విఠల్ అక్కడ చికిత్స పొందుతున్నాడు.

## రూ. 10 కోట్లకు బండి సంజయ్‌పై కేటీఆర్ పరువు నష్టం దావా





కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రూ.10 కోట్ల పరువు నష్టం దావా వేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనపై బండి సంజయ్ ఎటువంటి ఆధారాలు లేకుండా తీవ్రమైన ఆరోపణలు చేశారని, దీనివల్ల తన ప్రతిష్ఠకు భంగం కలిగిందని ఆరోపిస్తూ కేటీఆర్ హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టును ఆశ్రయించారు. తనపై చేసిన ఆరోపణలకు సంబంధించి బేషరతుగా క్షమాపణ చెప్పాలని కోరుతూ కేటీఆర్ తరఫు న్యాయవాదులు ఆగస్టు 11న బండి సంజయ్‌కు లీగల్ నోటీసు పంపారు. అయితే, ఆ నోటీసులకు బండి సంజయ్ స్పందించకపోవడంతో పాటు, క్షమాపణ చెప్పడానికి నిరాకరించడంతో కేటీఆర్ న్యాయపోరాటానికి దిగారు. ఈ క్రమంలోనే ఆయన సిటీ సివిల్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ దావాలో కేటీఆర్ పలు కీలక విషయాలను ప్రస్తావించారు. బండి సంజయ్ తనపై చేసిన ఆరోపణలకు గాను బేషరతుగా, బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో తన పరువుకు నష్టం కలిగించేలా ఎటువంటి వ్యాఖ్యలు, ప్రసంగాలు, ప్రచురణలు చేయకుండా బండి సంజయ్‌ను నిరోధిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని న్యాయస్థానాన్ని కోరారు. అలాగే, ఇప్పటికే ఆన్‌లైన్ వేదికలు, సామాజిక మాధ్యమాలు, ఇతర వార్తా మాధ్యమాలలో ఉన్న పరువు నష్టపరిచే కథనాలు, వీడియోలు, పోస్టులను తక్షణమే తొలగించేలా ఆదేశాలు ఇవ్వాలని తన పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు.

# యువతకు ఉపాధి అవకాశాలు...




**భద్రాద్రి జిల్లా, కొత్తగూడెం, సెప్టెంబర్ 15: (మన వార్తా ప్రతినిధి):**
భారతీయ యువతకు ఉపాధి అవకాశాలను విస్తరించే దిశగా ప్రథమ్ ఫౌండేషన్ మరియు గ్రామ స్వరాజ్య సమస్థ సంయుక్త ఆధ్వర్యంలో వారంగల్‌లో ఉచిత 2 వీలర్ % డ% 4 వీలర్ ఆటోమోటివ్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభమైంది. ఈ శిక్షణలో పాల్గొనేవారికి ఉచిత శిక్షణతో పాటు పుస్తకాలు, ట్రైనింగ్ మెటీరియల్, యూనిఫాం, వసతి సదుపాయం అందించబడనుందని నిర్వాహకులు తెలిపారు. అలాగే శిక్షణ అనంతరం 100 శాతం ప్లేస్‌మెంట్ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.ప్రస్తుతం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని యువత ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే బకాయిలను విడుదల చేయాలని డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మన వార్త ప్రతినిధి సెప్టెంబర్ 15 :** గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ?8,600 కోట్ల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయంబర్స్మెంట్ వెంటనే విడుదలకిలేన halinde ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్స్ ఆఫ్ తెలంగాణ హైయర్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ (ఫాతి) ఈనెల 15 నుంచి నిరవధిక బంద్ చేపడతామని హెచ్చరించింది. ప్రైవేట్ యాజమాన్యాలు, విద్యార్థి సంఘాలు రాష్ట్రవ్యాప్తంగా విస్తృత నిరసనలకు మద్దతుగా నిలబడ్డాయి. వారు 75 హాజరు, ఫేషియల్ రికగ్నిషన్ వంటి కొత్త నియమాలను తిరస్కరిస్తూ, ప్రభుత్వం వెంటనే బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# వెంకట్రావుపేట్ లో ఏటీఎం సేవలు




**దుబ్బాక సెప్టెంబర్ 15మనవార్త ప్రతినిధి**
సిద్దిపేట జిల్లా తొగుట మండలం వెంకట్రావుపేట్ గ్రామంలో డెబిట్ కార్డు ఇంట్లో మరిచిపోయా రా డోంట్ వర్రీ! కార్డు లేకపోయినా చాలా సులువుగా ఏటీఎం నుంచి డబ్బులు తీసుకోవచ్చు చేతిలో ఉన్న ఫోన్లోని ఫీచర్ను వాడుకొని క్యాష్ విత్ డ్రా చేసుకోవచ్చు ఈ తరహా ఏటీఎంను వెంకటరావుపేట్‌లో మా మహేష్ ఎంటర్‌ప్రైజెస్ ఏటీఎం! 24/7 సేఫ్ ఫాస్ట్ ట్రాన్సాక్షన్స్ ఇప్పుడే వస్తూ డబ్బు ఉపసంహరించుకోండి మా కస్టమర్లకు స్పెషల్ ఫ్రీ ట్రాన్సాక్షన్ ఆఫర్! తొలిసారిగా ఏర్పాటు చేశారు. హిటాచీ మనీస్పాట్ ఏటీఎం పేరుతోక్యాష్ డ్రా చేసే విధానం ఇలా ఏటీఎం నుంచి క్యాష్ విత్డ్రా చేసేందుకు యూపీఐ ఫీచర్ను కూడా మనం వాడుకోవచ్చు ఇందుకోసం మన స్మార్ట్ఫోన్లోని యూపీఐ యాప్ను వాడాలి తొలుత ఏటీఎం స్కాన్ యూపీఐ కార్డ్స్ క్యాష్ ఆప్షన్పై క్లిక్ చేసి విత్తీ చేయాలనుకుంటున్న నగదు మొత్తాన్ని ఎంపిక చేసుకోవాలి తరువాత స్క్రీన్ పైన క్యూఆర్ కోడ్ కనిపిస్తుంది ఫోన్లోని బ్యాంకు యూపీఐ ఆధారిత యాప్తో దాన్ని %ూవీ% చేయాలి యూపీఐ పిన్ను తప్పకుండా యాప్లో ఎంటర్ చేయాలి ఆతరువాత ఏటీఎం నుంచి డబ్బులు బయటకు వస్తాయి నగదు విత్ అయినట్లు సెల్ఫోన్కు కూడా వస్తుంది డెబిట్ కార్డు అవసరం లేకుండానే దేశం లోని మారుమూల ప్రాంతాల్లో సైతం నగదును పొందేలా నూతన విధానం తీసుకువచ్చినట్లు మా మహేష్ గౌడ్ ప్రతినిధులు తెలిపారు

# అధ్యాపకుల మరణాలతోనైనా ప్రభుత్వం చలించాలి




**హనుమకొండ సెప్టెంబర్ 15(మనవార్త ప్రతినిధి):**చాలీచాలని జీతాలతో ఉద్యోగ భద్రత లేకుండా విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల మరణాలు చూసైనా ప్రభుత్వం చలించి న్యాయం చేయాలని కేయూ పార్ట్ టైం అధ్యాపకుల సంఘం అధ్యక్షులు డాక్టర్ వై.రాంబాబు తెలంగాణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసరు.తెలంగాణ విశ్వవిద్యాలయం హిస్టరీ విభాగానికి చెందిన పార్టీ టైం అధ్యాపకులు రమేష్,కాకతీయ విశ్వవిద్యాలయం జువాలజీ విభాగానికి చెందిన తిరుపతి లు హార్ట్ ఎటాక్ తో మరణించిన సందర్భంగా కాకతీయ విశ్వవిద్యాలయం పరిపాలనా భవనం ముందు జరిగిన సంతాప కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలు మరింత పెరిగాయని ఒక దశాబ్ద కాలంగా ప్రభుత్వం పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను పట్టించుకోకపోవడం వలనే అధ్యాపకుల మరణాలు సంభవిస్తున్నాయని అభిప్రాయపడినారు.రైతుల ఆత్మహత్యలు చేనేత కార్మికుల ఆత్మహత్యలు లాగే విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల మరణాలను కూడా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని విమర్శించారు. పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను వినటానికి కూడా ముఖ్యమంత్రి అవకాశం ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేసరు.ఈ సంతాప కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నరేందర్ నాయక్, డాక్టర్ తిరునహరి శేషు, డాక్టర్ బ్రహ్మయ్య, డాక్టర్ దేవోజి నాయక్, డాక్టర్ బాలు ,డాక్టర్ బిక్షపతి, డాక్టర్ కిరణ్ ,డాక్టర్ కృష్ణ సుమంత్ ,డాక్టర్ శ్రీధర్ ,డాక్టర్ కే.వి.ఎస్.నరేందర్ తదితరులు పాల్గొన్నారు.పార్ట్ టైం అధ్యాపకుల అభ్యర్థన మేరకు కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్టర్ ప్రొఫెసర్ రామచంద్రం చనిపోయిన అధ్యాపకులకు శ్రద్ధాంజలి ఘటించారు.

# గుంతల మయం గుండెల్లో భయం



**షాబాద్, సెప్టెంబర్ 15 (మన వార్త ప్రతినిధి)**
షాబాద్ మండల్ హైతాబాద్ గ్రామంలో ప్రధాన రహదారి ఆర్అండ్ రోడ్డు గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు పలుచోట్ల గుంతలు పడి, అధ్వానంగా తయారు అయింది,ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది అని లోతట్టు గుంతలు పడడంతో ప్రయాణం నరకయాతనగా ఉందని వాపోతున్నారు. చుట్టూ పక్కాల గ్రామాల ప్రజలు అనునిత్యం తమ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు ,ఎప్పుడో వేసిన రోడ్డు కావడంతో వర్షాలు పడటంతో తారు ఉండిపోయి గుంతలు ఏర్పడడం వటిలో నీలు నిలవడంతో ఎక్కడ మంచిగా ఉందో ఎక్కడ గుంత ఉందో తెలియక వాహనాలు ఆ గుంతలో పడుతూ ప్రమాదాలకు గురువుతున్నారు. చాలా మంది ప్రయాణికులు ఆవేదనాకు గురువుతున్నారు.పాడైన రోడ్లతో ప్రమాదాలు జరుగుతున్నా పాలకులు పటించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు ఇప్పటికైనా స్పదించి దెబ్బతిన్న రోడ్లను బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# కడియం శ్రీహరికి సిగ్గు శరం ఉంటే రాజీనామా చేయాలి



**-మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్...**
**హనుమకొండ సెప్టెంబర్ 15(మనవార్త ప్రతినిధి):**స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్పూర్ మాజీ శాసనసభ్యులు తాటికొండ రాజయ్యని సోమవారం రోజున హనుమకొండ లోని వారి ఇంటి వద్ద అక్రమ అరెస్ట్ హౌస్ అరెస్ట్ నేపథ్యంలో.ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ తాటికొండ రాజయ్య ని వారి ఇంటి కి వెళ్లి కలిశారు.బీఆర్ఎస్ పార్టీ,కారు గుర్తు పై గెలిచిన కడియం శ్రీహరి పార్టీ మారడం ఏ విలువలకు నిదర్శనమని ప్రశ్నించారు.సిగ్గు శరం ఉంటే కడియం శ్రీహరి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని డిమాండ్ చేశారు. కేవలం కడియం శ్రీహరి రాజకీయ పబ్బం గడుపుకునే అందుకే పార్టీ మారాడని,నీతి వాక్యాలు వల్లించే కడియం శ్రీహరి అవినీతి చక్రవర్తి అని ఆరోపించారు.బిడ్డ రాజకీయ భవిష్యత్తు కోసం అవకాశమిచ్చి ఆదరించిన కేసీఆర్కు,బీఆర్ఎస్ పార్టీకి వెన్నుపోటు పొడిచారని విమర్శించారు.కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నారన్న విషయంపై ఆయన మాట్లాడుతున్న తీరు ఊసరవెల్లిని మించుతోందని అన్నారు.రాజన్న పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే హౌస్ అరెస్ట్ చేశారని అన్నారు.ఘన్పూర్ ప్రజలకు అన్నివేళలా రాజన్న టిఆర్ఎస్ పార్టీ అండగా ఉందని,అభివృద్ధికి వేల కోట్ల నిధులు కేటాయించింది అని తెలిపారు. ఉప ఎన్నికలు వస్తే స్టేషన్ఘన్పూర్ గడ్డపై గులాబీ జెండా ఖచ్చితంగా ఎగురుతుందని అన్నారు.కడియం శ్రీహరి బూటకపు ఎన్కౌంటర్లు చేసిన నరరూప రాక్షసుడు అని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని,ప్రజలు కేసీఆర్,బీఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రజాపాలనంది కానీ ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తుందని, నియంత,నియంతృత్వ పాలన, నిరంకుశ పాలనను నడిపిస్తుందని విమర్శించారు.పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలను ప్రజలు నిలదీస్తున్నారని అన్నారు

# పోచంపల్లి బ్యాంకు ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్...



**-భువనగిరిలో 15 వ బ్రాంచ్ గా మీ సేవలకై పోచంపల్లి బ్యాంక్...**
**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సోమవారం రోజు పోచంపల్లి కో- ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి రిబ్బన్ కట్ చేసిన అనంతరం జ్యోతి ప్రజ్వలన , క్యాష్ కౌంటర్ , సేఫ్టీ లాకర్ రూమ్ ను రిబ్బన్ కట్ చేసి చేసి బ్యాంకు సేవలను ప్రారంభించారు. అనంతరం బ్యాంకు చైర్మన్ తడక రమేష్ , వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్ ముఖ్యఅతిథికి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బ్యాంకు చైర్మన్ వైస్ చైర్మన్ సీఈవోలు మాట్లాడుతూ ఈ బ్యాంకు ముందుగా పోచంపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో ప్రారంభించామని , నేడు ఇక్కడ 15వ బ్రాంచును ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ బ్యాంకు సేవలు దినదిన అభివృద్ధి చెందుతూ మరో ఏడు బ్రాంచీలను ప్రారంభించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇవే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా చాలా బ్రాంచ్లను ప్రారంభించు కోబోతున్నామని తెలిపారు. ముఖ్యంగా ఈ బ్యాంకు సేవలను వినియోగించుకోవడానికి ఖాతాదారులు ముందుకు రావాలని వారికోసం హౌసింగ్ లోన్స్ , బంగారు ఆభరణాలపై రుణాలు , ఇండస్ట్రియల్ రుణాలు , కారు లోన్స్ , వ్యాపార అభివృద్ధికై ఆర్బిఐ చట్టం ప్రకారం రుణాలను అందజేయడం జరుగుతుందన్నారు. సేవింగ్ ఖాతాదారులకు రూ. ఒక లక్ష ప్రమాద బీమా , బీమా పథకాల ద్వారా రూ. 2 లక్షల బీమా సౌకర్యం ఉంటుందని , అలాగే 444 రోజులు ఫిక్స్ డిపాజిట్ చేసిన సీనియర్ సిటిజెన్లకు 9.60 శాతం , ఇతరులకు 9.10 శాతం డిస్కౌంట్ ఇవ్వబడును. ఇప్పటివరకు 14 బ్రాంచీలకు కలుపుకొని 1 లక్ష పైన ఖాతాలు తెరగడం జరిగిందన్నారు. ఈ డిసెంబర్ కల్లా మరో ఏడు బ్రాంచ్లను ప్రారంభించుకొని 5 నుంచి 6 లక్షల వరకు ఖాతాలను తెరవబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ తడక రమేష్ , వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్ , డైరెక్టర్లు కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం , ఏలే హరి శంకర్ , సురెపల్లి రమేష్ , రాపోలు వేణు , గుండు కావ్య , కర్నాటి భార్గవి , కొండమడుగు ఎల్లస్వామి , బిట్టు భాస్కర్ , మక్తాల నరసింహ , సీత శ్రీనివాస్ లతో పాటు ఇతర పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అండర్ 23 అథ్లెటిక్స్ పోటీలకు ముఖ్యమంత్రిని ఆహ్వానించిన ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ సెప్టెంబర్ 15(మనవార్త ప్రతినిధి):**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అక్టోబర్ 16,17,18 తేదీలలో జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగే 5 వ ఓపెన్ అండర్ 23 అథ్లెటిక్ చాంపియన్ షిప్ పోటీలకు ముఖ్య అతిథులుగా హాజరు కావాలని కోరారు.ఈ సందర్భంగా అథ్లెటిక్స్ కాంపిటీషన్ పోస్టర్ విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు శ్రీ వేం నరేందర్ రెడ్డి,స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శ్రీ శివసేన రెడ్డి,రాష్ట్ర అథ్లెటిక్ చైర్మన్ శ్రీ ఎర్రబెల్లి వరద రాజేశ్వర్ రావు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్,జిల్లా క్రీడా శాఖ అధికారి అశోక్,జాయింట్ సెక్రటరీ సారంగం తదితరులు ఉన్నారు.

# అన్నదాతకు ఆత్మీయ సత్కారం



**మల్యాల, సెప్టెంబర్ 15(మన వార్త ప్రతినిధి)**
మల్యాల కేంద్రానికి చెందిన అన్నదాత యాగండ్ల లక్ష్మీనారాయణను యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ వారు ఆదివారం ఘనంగా సత్కరించారు. రైతును బతికించాలి.. కాపాడాలి.. అండగా ఉండాలి అనే నినాదంతో ఈ సంస్థ హైదరాబాద్ బేగంపేటలోని హరితప్లాజా హోటల్లో అన్నదాతలకు ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో భాగంగా రైతును సిబిఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ చేతుల మీదుగా శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా రైతు లక్ష్మీనారాయణను పలువురు స్థానికులు అభినందించారు.

# భువనగిరి అభివృద్ధిపై అధికారులతో ఎమ్మెల్యే కుంభం అనిల్ సమీక్ష..



**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం రోజు స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి జిల్లా అధికారులతో ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు , ట్రాఫిక్ ఎసిపి ప్రభాకర్ రెడ్డి , మున్సిపల్ కమీషనర్ , నేషనల్ హైవే డిఈ , ఏ ఈ , ఇతర అధికారులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా జగదేవ్ పూర్ రోడ్డుపై జరుగుతున్న ప్రమాధాలపై గత వారం రోజుల క్రితం అధికారులతో మాట్లాడి ఆ రోడ్డుపై ఒక నివేదిక ఇయ్యాలని స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెల్యే అధికారులను కోరారు. అట్టి నివేదికను ఎమ్మెల్యేకి ఈ రోజు అధికారులు అందజేయడం జరిగింది. అనంతరం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నుంచి గజ్వేల్ వెళ్లే జాతీయ రహదారి 70 కిలోమీటర్లు వరకు రోడ్డు మరమ్మత్తు పనులకు 7 కోట్లు నిధులు మంజూరు అయ్యాయన్నారు. భువనగిరి పట్టణంలోని జగదేవ్ పూర్ బ్రిడ్జి మరమ్మతులకు 76 లక్షల రూపాయల మంజూరు అయ్యాయని అట్టి నిధులతో త్వరలో పనులు ప్రారంభం అవుతాయని తెలియజేసారు.భువనగిరి పట్టణంలో గల అన్ని చౌరస్థాల సుందరీకరణంగా తీర్చిదిద్దుతాని తెలిపారు.భువనగిరి పట్టణ పుర ప్రముఖులు వివిధ పార్టీ నాయకులతో సమావేశమై ప్రతి ఒక్క సమస్యపై చర్చించి భువనగిరిని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు.

# వేములవాడలో అక్రమ రేషన్ బియ్యం పట్టివేత



**వేములవాడ సెప్టెంబర్ 15 (మన వార్త ప్రతినిధి)**
వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి శివారులో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. టాటా ఏసీ వాహనంలో పెద్ద మొత్తంలో తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని పట్టుకుని వాహనంతో సహా వేములవాడ పట్టణ పోలీసులకు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# నానో యూరియాతో అధిక దిగుబడి



**మల్యాల, సెప్టెంబర్ 15(మన వార్త ప్రతినిధి)**
యూరియా పంపిణీలో భాగంగా మల్యాల కేంద్రంలోని సహకార సంఘాన్ని జిల్లా వ్యవసాయ అధికారి భాస్కర్ సోమవారం సందర్శించారు. యూరియా అమ్మకాలు కచ్చితంగా ఈ పాస్ ద్వారానే జరగాలని, రైతులు ఆందోళన చెందవద్దని, అవసరం మేరకు ప్రతి మండలానికి యూరియా పంపిణీ చేస్తామన్నారు. అవకాశం ఉన్న రైతులు నానో యూరియాను పిచికారి చేయాలని, దీనివల్ల మంచి దిగుబడి పొందవచ్చని తెలిపారు. మల్యాల, తక్కళ్లపెల్లిలో 15 మెట్రిక్ టన్నుల చొప్పున యూరియాను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ చంద్ర దీపక్, సీఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కెనాల్ పనులను పునర్ ప్రారంభించిన ప్రభుత్వ విప్...



**–ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**
**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కందిగడ్డ తండా గ్రామంలో కొన్ని ఏళ్లుగా భూ సమస్యతో నిలిచిన పోయిన కెనాల్ పనులను ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య భూ సమస్యకు పరిష్కారం చేసి సోమవారం రోజు ఉదయం పనులను ప్రారంభించారు. ఈ కెనాల్ పనులు పూర్తి అయితే అశ్వరావుపేట రిజర్వాయర్ నుండి వచ్చే నీరు వల్ల మందనపల్లి , సాయి గూడెం , కంది గడ్డ తండా , టంగుటూరు , శారాజీపేట , కొల్లూరు గ్రామాల చెరువులు నిండుతాయి.. అలాగే బిక్కేరు వాగులో సాయిగూడెం చెక్ డాం వద్ద కలిసిపోతుంది. దాదాపు వేల హెక్టార్ల భూములకు సాగునీరు అందుతుంది. అశ్వరావుపేట , నవాబ్ పేట రిజర్వాయర్ నుండి వచ్చే సాగునీటి కాలువలు ఆలేరు నియోజకవర్గంలో ఆగిపోయిన కాల్వను ఇప్పటికే తిరిగి ప్రారంభించడం జరిగింది. మందన పల్లి చెరువు నిండితే చుట్టూ ఉన్న గ్రామాల రైతుల పంట పొలాలకూ సాగు నిరంధుతుందని ఈ మేరకు కెనాల్ పనులను ప్రారంభించడం జరిగిందని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...



**–వివిధ ప్రాంతాల ప్రజల నుండి 54 అర్జీల స్వీకరణ...**
**–సంబంధిత అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**
**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమ వారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 54 అర్జీలను , జిల్లా కలెక్టర్ , జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి లతో కలసి ప్రజావాణిలో వచ్చిన అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. స్టేట్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను కూడా పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 41, జిల్లా పంచాయతీ 4 , మున్సిపాలిటీ 3 , రోడ్లు భవనాలు 2 , జిల్లా శిశు సంక్షేమ , సర్వే ల్యాండ్ , లీడ్ బ్యాంక్ , హౌసింగ్ శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి , జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , హౌసింగ్ పి.డి విజయసింగ్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలు..



**గంభీరావుపేట సెప్టెంబర్ 15 మన వార్త ప్రతినిధి** నేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దమ్మన్నపేట యందు హిందీ భాష దినోత్సవం సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వరరావు తెలియజేశారు ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయురాలు జడల విజయ ని ఘనంగా సన్మానించడం జరిగింది అదేవిధంగా హిందీ భాష పై క్విజ్ మరియు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేయడం జరిగిందని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోయన్న గారి నారాయణ తాడూరు సంపత్ కుమార్ మారేపల్లి రాజు గుడి కాడి కొమురయ్య అజ్మీర కవిత శనిగరం నారాయణ జడల విజయ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# విద్యార్థులకు ఉచితంగా 20,000 సైకిళ్లు పంపిణీ



**గంభీరావుపేట సెప్టెంబర్ 15 మనవార్త ప్రతినిధి..**
మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ బడిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా 20,000 సైకిళ్లు పంపిణీ చేస్తున్నారు అందులో భాగంగా నేడు రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మండలంలోని గోరంటాల గ్రామంలో 13 విద్యార్థినీ విద్యార్థులకు మరియు సముద్రా లింగాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు 21 సైకిల్ పంపిణీ చేసిన భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి మండల అధ్యక్షులు కోడె రమేష్ ఈ కార్యక్రమంలో గోరంటాల హెచ్ఎం మనోహర్ రెడ్డి మేడం జ్యోతి సముద్రా లింగాపూర్ హెచ్ఎం రామారావు. ఓ బి సి రాష్ట్ర అధికార ప్రతినిధి కొక్కు దేవేందర్ యాదవ్ బీజేపీ నాయకులు ఓబీసీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు వజీత్ హుస్సేన్ ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ మోహన్ ఎలేందర్ మహేష్ స్వామి నాగరాజు గౌడ్ సర్వోత్తమ్ రవీందర్ ప్రసాద్ మహేష్ యాదవ్ రాజిరెడ్డి రాజు సత్యం చంద్రం యాదవ్ దేవేందర్ యాదవ్ శ్రీనివాస్ చారి పుల్యా నాయక్ దేవ గౌడ్ సంజీవ్ రాకేష్ శ్రీనివాస్ దేవేందర్ నాయక్ రాజు ప్రసాద్ రమేష్ దుబాయ్ శీను భరత్ స్వామి వెంకట్ గోవర్ధన్ శ్రీకాంత్ సాయి కిరణ్ గౌడ్ ప్రశాంత్ ప్రసాద్ రాకేష్ ప్రమోద్ ప్రశాంత్ గౌడ్ శ్రీశైలం రవి సాయి కిరణ్ రెడ్డి అరుణ్ సాయి సురేష్ గౌడ్ నవీన్ గౌడ్ ప్రసాద్ మరియు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మాచర్ల రామయ్య ఆశయాలను సాధిస్తాం



**మనవార్త సెప్టెంబర్ 15 కోదాడ నియోజకవర్గ ప్రతినిధి** మునగాల మండలం రేపాల గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య సహ నిర్మాత మాచర్ల అచ్చయ్య తండ్రి గ్రామ వెలుగు నాట్యమండలి సీనియర్ కళాకారుడు,కేవీఎల్ నరసింహారావు శిష్యుడు,రేపాల గద్దర్ గా పిలవబడే మాచర్ల రామయ్య ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య సినిమా దర్శకుడు మహాలంక సేనాపతి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేపాల గద్దర్ గా పిలువబడే మాచర్ల రామయ్య,గ్రామ వెలుగు నాట్యమండలిలో సీనియర్ కళాకారుడుగా,ఎన్నో బుర్రకథలు,రచయితగా అనేక నాటకాలు రూపొందించిన మాచర్ల రామయ్య ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. మాచర్ల రామయ్య కళాకారుడిగా ఎంతోమంది కళాకారులను తయారు చేశారని అన్నారు.మాచర్ల రామయ్య వృద్ధాప్యంలో కూడా అనేక బుర్రకథలు నాటకాలకు కథలు రాశారని అన్నారు. కళలు కళాకారుల కోసం కాకుండా,ప్రజల కోసం అనే దానికి నిదర్శనం,తాను చనిపోయేంతవరకు కూడా తన కళలతో ప్రజలను చైతన్యపరిచిన గొప్ప వ్యక్తి మాచర్ల రామయ్య అని అన్నారు. మాచర్ల రామయ్యను కళాకారులు, నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య సినిమా సేవా సమితి బృందం, సహాయ దర్శకుడు మాచర్ల అచ్చయ్య కుటుంబ సభ్యులు, రేపాల గ్రామ వెలుగు నాట్యమండలి కళాకారులు, తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి గన్మెన్ మేరెడ్డి వెంకటరెడ్డి, కేవీఎల్ నరసింహారావు కుటుంబ సభ్యులు, రేపాల గ్రామ వెలుగు నాట్యమండలి సభ్యులు,రేపాల గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ దారులకు తక్షణమే పెన్షన్ పెంచాలి



**మన వార్త సెప్టెంబర్ 15 కోదాడ నియోజకవర్గ ప్రతినిధి కందిబండ హరీష్** వికలాంగులు,వృద్ధుల మరియు చేయూత పెన్షన్ దారులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం వికలాంగులకు 4000నుండి 6000 మరియు వృద్ధుల కు మరియు చేయూత పెన్షన్ దారులకు 2000నుండి 4000ఇస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తహసీల్దార్ కార్యాలయాల ముట్టడి కార్యక్రమంలో భాగంగా సోమవారం మునగాల తహసీల్దార్ కార్యాలయాన్ని, ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్, సిహెచ్.పి.ఎస్.ఆధ్వర్యంలో ముట్టడించడంజరిగింది,ఈ సందర్భంగా విహెచ్పిఎస్ జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని వృద్ధులు వితంతువులు వికలాంగులకు పెన్షన్లను పెంచి,కాండరాల క్షీనత గల వారికి 15000 పెన్షన్ ఇవ్వాలని లేని పక్షంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున నిరసన,ధర్నా కార్యక్రమాలు నిర్వహించి సెక్రటేరియట్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎం.ఎస్.పి. మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, చేయూత పెన్షన్ దారులు, కొత్తపల్లి గోపయ్య, పంది గోపమ్మ, లంజపల్లి లింగమ్మ, రాములమ్మ, ఎల్లమ్మ,లక్ష్మీ, మల్లేశ్వరి, పుల్లమ్మ, మైసమ్మ, తిరుపమ్మ, రఘునాథం,లంజపల్లి వెంకయ్య, అక్కమ్మ, సుజాత, లంజపల్లి వెంకయ్య,కందుల వెంకటమ్మ, కీత సీతారావమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ల అమలులో నిర్లక్ష్యం వద్దు



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 15( మన వార్త ప్రతినిధి )**
వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, నేత, గీతకార్మికులు తదితర పెన్షనుదారులు తమ హక్కుల కోసం గళం ఎత్తారు. మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం భారీ ఎత్తున ధర్నా చేపట్టి, పెన్షన్లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ అడ్డూరి అనిల్ మాదిగ, కో-ఇంచార్జ్ బొంకూరి కార్తీక్ మాదిగ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం జరగగా పెద్ద ఎత్తున వికలాంగులు, వృద్ధులు, వితంతువులు నినాదాలతో కార్యాలయ ప్రాంగణాన్ని మార్మోగించారు.ఈ సందర్భంగా అడ్డూరి అనిల్ మాదిగ మాట్లాడుతూ వికలాంగులకు రూ.6 వేల పెన్షన్ వృద్దులు వితంతువులు నేత గీతకార్మికులు మరియు ఇతరులకు రూ.4 వేల పెన్షన్, పూర్తిస్థాయి కండరాల క్షీణత గల వారికి రూ.15 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది కానీ ఇప్పటికీ అమలు చేయకపోవడం ప్రజలతో మోసం చేసినట్లే అని అన్నారు పెన్షన్ల పెంపు, కొత్త పెన్షన్ల మంజూరులో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే, ఉద్యమాన్ని మరింతగా ఉధృతం చేస్తామని తెలిపారు.ప్రజల హక్కులను కాపాడేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపడతాం అని పేర్కొన్నారు ప్రభుత్వం తక్షణమే స్పందించి పెన్షన్లను అమలు చేయకపోతే నిరసనలు తీవ్ర రూపం దాల్చుతాయి అని హెచ్చరించారు.అనంతరం ఆందోళనకారులు తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించి తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరారు పెన్షన్ల సమస్యపై త్వరలోనే పెద్ద ఉద్యమానికి సిద్ధం అవుతున్నట్లు తెలిపారు ప్రభుత్వం హామీలు గాలికొదిలేస్తే, హక్కుల కోసం పోరాటం మరింత ఉధృతం అవుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా నాయకులు మారుపాక రవీందర్ మాదిగ, విహెచ్పిఎస్ మండల ఇన్చార్జ్ నార్లగిరి శ్రీనివాస్, ఎమ్మెస్ పి మండల నాయకులు అంబాల సంపత్, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు అడ్డూరి నవీన్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షుడు గొల్లమండల చరణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ చింతలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు అడ్డూరి శ్రీకాంత్ మాదిగ,ఉపాధ్యక్షులు శనిగరం వంశి మాదిగ,ఎమ్మార్పీఎస్ జీలుగుల అధ్యక్షులు ఆరేపెల్లి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి అరేపల్లి ప్రశాంత్,దామెర అధ్యక్షులు గంగారపు రాజుమాదిగ, మైస మధుకర్మాదిగ,పవన్ మాదిగ వికలాంగులు,వృద్దులు, ఒంటరి మహిళలు, ఎమ్మార్పీఎస్ నాయకులు,పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## జర్నలిస్టుల భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకురావాలి




**-ఖమ్మం జిల్లాలో జర్నలిస్టులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి...**
**-రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టుల నిరసన...**
**-రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా...**

**రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 15 ( మన వార్త ప్రతినిధి)**
తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టుల భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం తీసుకురావాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా జర్నలిస్టులపై కేసులు పెట్టడాన్ని నిరసిస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సోమవారం నల్ల బ్యాడ్జీలతో జర్నలిస్టులు నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లాయక్ పాషా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు, అక్రమ కేసులు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పులు చేసిన వారినీ శిక్షించే హక్కు చట్టానికి ఉందనీ, అనవసరమైన, అసత్య ఆరోపణలపై జర్నలిస్టులపై కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయొద్దని విజ్ఞప్తి చేశారు. చట్టానికి ఎవరు అతీతులు కారని నిజంగానే తప్పులు చేసిన వారిని చట్ట పరిధిలో శిక్షించాలని కోరారు. వృత్తిలో భాగంగా జర్నలిస్టులు కవరేజ్ కు వెళ్లిన వారిపై కేసులు నమోదు చేయడం ప్రజాస్వామికమన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తున్న ఫోర్త్ ఎస్టేట్ గా భావిస్తున్న మీడియా జర్నలిస్టులు ఇలాంటి సంఘటనలు జరుగుతున్న నేపథ్యంలో ఆందోళనకు గురవుతున్నారు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని జర్నలిస్టులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సామల గట్టు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఇరుకుల్ల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, వివిధ ప్రెస్ క్లబ్ ల అధ్యక్షులు, జిల్లా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారి, కార్యవర్గ సభ్యులు, యూనియన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనంపల్లి ఆదేశాలపై కౌకూర్లో వర్షపు నీటి సమస్యపై అధికారుల పరిశీలన



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 15 మన వార్త :** నిన్న కురిసిన భారీ వర్షం కారణంగా కౌకూరులోని జనప్రియ ఆర్కేడియా, విల్లా ఆర్చిడ్స్ వంటి లోతట్టు కాలనీలు వర్షపు నీటితో తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు ఆదేశాల మేరకు, కుకట్‌పల్లి జోన్ ఎస్.ఈ. చెన్నా రెడ్డి, అల్వాల్ జిహెచ్ఎంసి డి.ఈ. రఘు, ఏ.ఈ.రవళి, వర్క్ ఇన్‌స్పెక్టర్లు అఫ్రోజ్ మరియు హరికృష్ణ పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, సోషల్ యాక్టివిస్ట్ తుడిమెల్ల మల్లికార్జున సమస్యను అధికారులకు పూర్తిగా వివరించారు. హకీంపేట్ సింగాయిపల్లి వద్ద ఉన్న సిఐఎస్ఎఫ్.ట్రైనింగ్ సెంటర్ నుండి భారీ వర్షపు నీరు కాలనీల్లోకి చేరుతోందని చెప్పారు. కౌకూర్ బస్ స్టాప్ భరత్ నగర్ రోడ్డులో కల్వర్టు నాళ్లపై ప్రీకాస్ట్ బిల్లలు ఉండటంతో రహదారి ఇరుకుగా మారి, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కల్వర్టు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. దీనిపై ఎస్ ఈ. చెన్నా రెడ్డి తక్షణమే రోడ్డు విస్తరణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు ఇప్పటికే కుకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్ తో రెండు సార్లు మాట్లాడి, వర్షపు నీటి నిల్వ సమస్య పరిష్కారం కోసం బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చురుకైన సహకారం అందించిన 133 డివిజన్ కార్పొరేటర్ జితేంద్రనాథ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇన్‌స్పెక్షన్‌లో జనప్రియ ఆర్కేడియా నుండి కిశలయ్ మహంతి, విల్లా ఆర్చిడ్స్ నుండి కర్నల్ ప్రశాంత్, ప్రశాంత్ విహార్ కాలనీ పెద్దలు తివారి, రామకృష్ణ, సుభేదార్ యాదవ్, కౌకూర్ నుండి శివరాజ్, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఒకినావా స్పోర్ట్స్ అకాడమీ క్రీడాకా రుల ప్రతిభ



**-బంగారు వెండి కాంస్య పతకాలు కైవసం అకాడమీ ఫౌండర్ మాస్టర్ అబ్దుల్ మన్నాన్....**

**వేములవాడ, సెప్టెంబర్ 15 (మన వార్త ప్రతినిధి)**
కరీంనగర్ పట్టణంలోని రేకుర్తిలోనే సాయి మహాలక్ష్మి గార్డెన్లో షూటో రాయ్ కరాటే ఇంటర్నేషనల్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన సౌత్ ఇండియా ఓపెన్ ఛాంపియన్షిప్ 2025 కరాటే పోటీల్లో వేములవాడ ఒకినావ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న వేములవాడ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో మొత్తం 60 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటగా, వారిలో పలువురు బంగారు, వెండి, కాంస్య పతకాలు గెలుచుకున్నారు. మొత్తం 25 బంగారు, 18 వెండి, 12 కాంస్య పతకాలను కైవసం చేసుకున్నారు. అలాగే స్పారింగ్ విభాగంలో ఉప్పల పవన్ రాజ్ గ్రాండ్ చాంపియన్షిప్ కప్ ను గెలుచుకున్నారు. సాధించారు ఈ సందర్భంగా జిల్లా ఒకినావ స్పోర్ట్స్ కరాటే అకాడమీ ఫౌండర్, సీనియర్ మాస్టర్ అబ్దుల్ మన్నాన్ మాట్లాడుతూ తమ అకాడమీ విద్యార్థులు సౌత్ ఇండియా కరాటే పోటీ లో తమ కృషితో మంచి ప్రతిభను చూపించారని, ఇది ఎంతో గర్వించదగిన విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఒ కి నా వా స్పోర్ట్స్ అకాడమీ ఇన్స్ట్రక్టర్లు ఎం. తిరుపతి, అర్జున్ సింగ్, సిహెచ్ సూర్య జయచంద్ర ఉన్నారు.

## భారీ వర్షంతో నీట మునిగిన కాలనీలను పరిశీలించిన కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 15 మన వార్త:** అల్వాల్ లో రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా శ్రీనివాస్ నగర్ కాలనీ, జోషి నగర్, వెస్ట్ వెంకటాపురం రోడ్ నం.18 పరిధిలోని పలు ఇళ్లలోకి వర్షపు నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు వెంకటాపురం డివిజన్ కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా కాలువలకు రిటైనింగ్ వాల్స్ నిర్మాణం, రోడ్లకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి తక్షణ చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ.అరుణ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ వెంకటరావు, కాలనీల సభ్యులు పాల్గొన్నారు.

## అల్వాల్‌లో వర్షాల వల్ల నీటి మునక: జిహెచ్ఎంసి, హైడ్రా బృందం తక్షణ స్పందన



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 15 మన వార్త:** అల్వాల్ 133 డివిజన్ పరిధిలోని తుర్కపల్లి బొల్లారం యూ.ఆర్.బి. రైల్వే గేట్ నెం.249, హనుమాన్ ఆలయం సమీపం, మడికట్ల బస్తీ, తుర్కపల్లి, బుడగ జంగం బస్తీ ప్రాంతాల్లో భారీ వర్షాల కారణంగా ఇళ్లలోకి నీరు చేరింది. దీంతో పలు కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాయి. బియ్యం, గృహోపకరణాలు, టీవీలు సహా ఇంటి వస్తువులు నీటిలో మునిగిపోయాయి. ఒక కుటుంబానికి డోలి రమేష్ ఆర్థిక సాయం అందజేశారు. ఈ సమస్యలపై మాజీ కౌన్సిలర్ డోలి రమేష్ ఆధ్వర్యంలో ప్రజలు అధికారులను అప్రమత్తం చేశారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు జిహెచ్ఎంసి,హైడ్రా బృందం వెంటనే ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించింది. ఈ తనిఖీలో జిహెచ్ఎంసి అధికారులు ఎస్.ఈ. చెన్నారెడ్డి డి.ఈ. రఘు, ఏ.ఈ. రవళి, హైడ్రా ఇన్‌ఛార్జ్ మనికంఠ పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి స్పందించినందుకు జిహెచ్ఎంసి అధికారులు,హైడ్రా టీంకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మాజీ వార్డ్ కమ్యూనిటీ మెంబర్ శోభన్ బాబు , మహమ్మద్ జావిద్, జిహెచ్ఎంసి అధికారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకోండి, వారికి సహాయం చేయండి




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 15 మన వార్తప్రతినిధి** పాల్వంచలోని సొసైటీ కార్యాలయం వద్ద యూరియా బస్తాల కోసం రైతులు దూర ప్రాంతాల నుండి ఉదయాన్నే వచ్చి రాత్రి వరకు నీళ్లు లేక, తిండి లేక క్యూ లైన్ లో నిలబడి ఇబ్బంది పడటం చూసి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ వారికి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నుముక, రైతు లేనిదే రాజ్యం లేదు, రైతు ఆరుగాలం కష్టపడి దాన్యం పండిస్తేనే మన నోట్లోకి ఐదు వేళ్ళు వెళతాయి. రైతు వ్యవసాయం చేయడం ఆపేస్తే మనం ఆకలి కేకలతో అలమటిస్తాం ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి ఎవరికి చేతనైనంతవరకు వారు రైతులకు సహాయం చేయాలని ఇది నేను సమాజానికి చెప్పడమే కాకుండా ఆచరించి చూపించాలనే ఉద్దేశంతో గత 45 రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో సొసైటీ కార్యాలయాల వద్ద యూరియా బస్తాల కోసం రైతులు దూర ప్రాంతాల నుండి ఉదయాన్నే బయలుదేరి వచ్చి నీళ్ళు లేక, తిండి లేక రాత్రి వరకు క్యూ లైన్ లో వేచి ఉండి, అరిగోశ పడుతూ కష్టాలు పడటాన్ని చూసి చలించిపోయి ఈ పాల్వంచ మండల రైతుల కోసం ఏదైనా చేయాలనే ఉద్దేశంతో నాకు చాతనైనంతలో ఈ భోజన వసతిని ఏర్పాటు చేయడం జరిగిందని, నిత్యం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మంచి చేయాలని చూసే కేసీఆర్, కేటీఆర్ ఆశయాలకు అనుగుణంగా, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తన్నీరు హరీష్ రావు, వద్దిరాజు రవిచంద్ర ఇండ్ల దగ్గరికి దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు ఆకలికి అలమటించకూడదని వారు ఏర్పాటు చేస్తున్న భోజన సదుపాయాన్ని ప్రత్యక్షంగా చూసి నేను ఇక్కడ రైతుల కోసం ఈ భోజన వసతిని ఏర్పాటు చేయడం జరిగిందని, నేను చేస్తున్న ఈ కార్యక్రమాన్ని చూసి ఇంకొందరు దాతలు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రైతుల కష్టాన్ని గుర్తించి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్లోత్ రంజిత్, మారుమూళ్ల కిరణ్, కొత్తచెరువు హర్షవర్ధన్, పూజాల ప్రసాద్, ఆలకుంట శోభన్, అడపా సత్యనారాయణ, తోట లోహిత్ సాయి, పోసారపు అరుణ్, కుమ్మరికుంట్ల వినోద్, గోవాడ గుణ చరిత్, గజ్జెల రితిక్, కొండే మనోజ్, కూరెల్లి మురళి మోహన్, ఆలి, బర్ల క్రాంతి, కొమ్మలపాటి నిఖిల్, గడ్డం శ్రీకాంత్, తోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం



**-బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్...**

**హనుమకొండ సెప్టెంబర్ 15(మనవార్త ప్రతినిధి):** రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేయనున్నట్లు ఆయన హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కళాశాలల్లో 2022-23,2023-24, 2024-25 సంవత్సరాలకు గాను రూ.570 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్ లు బకాయిలో ఉన్నాయని,దీంతో ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని,విద్యార్థులు చదువుకున్న సర్టిఫికెట్లను ప్రభుత్వం స్కాలర్షిప్ లు చెల్లించకపోవడం మూలంగా ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు విద్యార్థులు చదువుకున్న సర్టిఫికెట్లను ఇవ్వకపోవడం మూలంగా ఉన్నత చదువులకు దూరమవుతున్నారని వేణుగోపాల్ గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. పెండింగ్ లో ఉన్న బకాయిలను ఇప్పటికైనా విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును ఆదుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమం చేయనున్నట్లు ఆయన హెచ్చరించారు.

## పంటల సాగుకు సరిపడా యూరియా నిలువలు రైతులు ఆందోళన చెందవద్దు



**బోయినపల్లి, సెప్టెంబర్ - 15 ( మన వార్త ప్రతినిధి)**
జిల్లాలో ఆయా పంటల సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. బోయినపల్లి మండలం కొదురుపాక లోని రైతు వేదికలో సోమవారం రైతులకు యూరియా పంపిణీ చేస్తుండగా, కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా టోకెన్ పద్ధతి, ఎరువుల పంపిణీ పరిశీలించారు. అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. జిల్లాలో ఆయా పంటల సాగుకు అణుగుణంగా ఎప్పటికప్పుడు యూరియా స్టాక్ తెప్పిస్తున్నామని స్పష్టం చేశారు. యూరియా విషయమై రైతులు ఆందోళన చెందవద్దని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు అప్రమంతంగా ఉండాలని తమ మండలాలకు వచ్చే ఎరువులను రైతుల పంటల సాగు విస్తీర్ణానికి అనుగుణంగా ఎరువులు సరఫరా చేయాలని ఆదేశించారు. రైతులు తమకు అవసరమైన ఎరువులు మాత్రమే తీసుకెళ్లాలని సూచించారు. వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎరువులు పక్కదారి పట్టకుండా.. ఇతర అవసరాలకు వాడకుండా చూడాలని ఆదేశించారు. గ్యాస్ స్టవ్ పైనే వంటలు సిద్ధం చేయాలిగ్యాస్ స్టవ్ పైనే విద్యార్థులకు ఆహార పదార్థాలను సిద్ధం చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ మండలం చింతల్ ఠాణా ఆర్ఆర్ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకస్మికంగా తనిఖీ చేశారు. పూర్తి చేసిన కిచెన్ షెడ్, విద్యాలయం ఆవరణను పరిశీలించారు.




విద్యాలయం ఆవరణలో నీరు నిలవకుండా, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ పర్యటన లో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, ఏడీఏలు, ఏవోలు, ఏఈవోలు, ఉపాధ్యాయులు పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమపాఠశాల హాస్టల్ లో పనిచేస్తున్న వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి



**కల్వకుర్తి. సెప్టెంబర్ 15 మన వార్త ప్రతినిధి.**
**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం.శంకర్ నాయక్**

అమ్రాబాద్ మండలం మన్ననూర్ గత 30 సంవత్సరాల నుంచి ఆశ్రమ పాఠశాలలో హాస్టల్స్ లలో పనిచేస్తున్న డైలీ వైజ్ వర్కర్స్ సమస్యలు పరిష్కారం చేయాలని గత నాలుగు రోజులుగా నిరవధిక సమ్మె ఎక్కడికక్కడ హాస్టల్ ల ముందు కూర్చుంటే పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఐటిడిఏ కార్యాలయం ముట్టడి చేశారు.మొన్ననూర్ అంబేద్కర్ చౌరస్తా నుండి కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి కార్యాలయంకు చేరుకొని అక్కడే బైఠాయించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్ మాట్లాడుతూ.. ఆశ్రమ పాఠశాలలో హాస్టల్స్ లలో 35 సంవత్సరాల నుంచి డైలీ వైస్ వర్కర్స్ పనిచేస్తున్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుండా నిర్లక్ష్యం చేస్తూ వస్తున్న జీతాన్ని తగ్గిస్తూ జీవో నెంబర్ 64 తీసుకురావడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తూ వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. 2008. నుండి 2010 రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు ఐదు సంవత్సరాలు వర్కర్ గా పనిచేస్తే వాళ్లను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని పిల్లల సంఖ్యను బట్టి కొత్త ఉద్యోగాలు భర్తీ చేయాలని చెప్పి ప్రతిపాదన పెట్టారని వాటిని వెనక్కి నెట్టి 2016లో కోర్టు తీర్పును కూడా అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఉన్న ఉద్యోగాలను తొలగిస్తూ ఉద్యోగులకు క్షేత్రస్థాయిలో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలిచి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి జీవో నెంబర్ 64 రద్దుచేసి ప్రమాద బీమా సౌకర్యము ఈ.ఎస్.ఐ. పి.ఎఫ్. అనేక అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.డైలీ వైస్ వర్కర్లకు టైం స్కేల్ జీతభత్యాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో డైలీ వైస్ వర్కర్స్ యూనియన్ జేఏసీ నాయకులు పర్వతాలు. రాష్ట్ర నాయకులు సురేందర్. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మల్లేష్. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వెంకటయ్య. పద్మ. బాలమణి. నీలమ్మ, అంజమ్మ, మనీ తదితరులు ఉన్నారు.

## వికలాంగులు, పెన్షన్ దారులకు హామీ ఇచ్చిన పెన్షన్ అందించాలని డిమాండ్




**-తహసిల్దార్ కార్యాలయం ముట్టడి ఎమ్మార్పీఎస్, విహెచ్పిఎస్ నాయకుల ఆందోళన...**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, సెప్టెంబర్ 15 మన వార్త :** వికలాంగులు, పెన్షన్ దారులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ అందించాలని విహెచ్‌పిఎస్, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు, రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మార్పీఎస్, విహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాలు నిర్వహించారు.మల్కాజిగిరి తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించిన సంఘ నాయకులు “పెన్షన్ పెంచి వెంటనే అందించాలి” అంటూ నినాదాలు చేశారు. అనంతరం తహసిల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో పాల్గొన్న నేతలు లక్ష్మణ్ మాదిగ, జాతీయ నాయకుడు.రామచందర్ మాదిగ, జాతీయ నాయకుడు,మనోహర్, జాతీయ నాయకుడు,ఎన్. వినయ్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు,నాయకుల వ్యాఖ్యలు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్ దారులకు రూ. 2,000 నుండి రూ. 4,000, వికలాంగులకు రూ. 4,000 నుండి రూ. 6,000 పెన్షన్ అందిస్తామని హామీ ఇచ్చిందని,అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా ఆ హామీ నెరవేర్చకపోవడం దారుణమని,గతంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పోరాటంతోనే ఈ స్థాయి పెన్షన్ సాధించుకున్నామని,ఇప్పుడు మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్టే ఈ కార్యక్రమం చేపట్టామని పేర్కొన్నారు.అదేవిధంగా, హామీ ప్రకారం పెన్షన్ ఇవ్వకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.తిప్పారపు లక్ష్మణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు,ఎన్. వినయ్ వికలాంగుల హక్కుల పోరాట సమితి,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు.

## తహసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన విహెచ్పిఎస్ నాయకులు...




**చేగుంట సెప్టెంబర్ 15 (మన వార్త ప్రతినిధి)**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చాలని 2000 పెన్షన్ 4000 పెంచడం జరుగుతుందని 4వేల పెన్షన్ 6000 కు పెంచి వికలాంగులకు అందిస్తామని అదేవిధంగా వితంతువులకు, బీడీ కార్మికులకు, పెన్షన్ పెంచుతామని చెప్పడం జరిగిందని, ఒంటరి మహిళలకు 2500 చొప్పున ఇస్తామని చెప్పి ఇప్పటికీ అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న ఏ ఒక్క పెన్షన్ కూడా అమలు కాలేదని విహెచ్పిఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు, చేగుంట మండల కేంద్రంలో విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ స్థానిక గాంధీ చౌరస్తా నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు, అనంతరం తహసిల్దార్ కార్యాలయం ముట్టడించి ఆందోళన చేపట్టారు, విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆందోళన కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ నాయకులు సంఘీభావం తెలిపారు, తహశీల్దార్ శ్రీకాంత్ కు వినతి పత్రం అందజేశారు, ఈ సందర్భంగా విహెచ్పిఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, పెన్షన్లను పెంచి అందిస్తామని చెప్పి ఇప్పటికీ ఏ ఒక్కరికి కూడా పెన్షన్ పెంచలేదని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి పెంచుతామన్న పెన్షన్ పెంచి లబ్ధిదారులకు అందించాలని, లేకపోతే ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదని ఇప్పటికైనా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అన్నింటిని నెరవేరుస్తూ ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు నాగార్జున ఉపాధ్యక్షుడు దేవస్వామి, ప్రధాన కార్యదర్శి ఎల్లం, కార్యదర్శి నరసింహులు, సలహాదారులు బీమా, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రామస్వామి, కోశాధికారి సాయిబాబా, ప్రచార కార్యదర్శి శ్రీను, సలహాదారులు శంకర్, ఉపాధ్యక్షులు రాము, జిల్లా నాయకులు అశోక్, బాల్ నరసింహులు, శివరాజ్, నర్సింలు, స్వామి, పోచయ్య, ఎల్లం, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలి



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**

**హనుమకొండ సెప్టెంబర్ 15(మనవార్త ప్రతినిధి ):**బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తిచేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉన్నారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు లో వివిధ శాఖల అధికారులు,వేద పండితులతో బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేయాల్సిన బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్ల పై దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామల సునీత,పద్మాక్షి, వెయ్యి స్తంభాల దేవాలయాల ప్రధానార్చకులు శంకర శాస్త్రి,గంగు ఉపేంద్ర శర్మ, పోలీస్ శాఖ నుండి హనుమకొండ ఏసిపి నరసింహారావు,వైద్య ఆరోగ్యశాఖ నుండి డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య,విద్యుత్ శాఖ నుండి ఎస్ఈ మధుసూదన్, ఆర్ అండ్ బి శాఖ నుండి ఈఈ సురేష్ బాబు తమ తమ శాఖల తరపున చేసే ఏర్పాట్లను వివరించారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభం అవుతున్నాయని,అదే రోజున జిల్లాలోని చారిత్రక వెయ్యి స్తంభాల దేవాలయం వద్ద ఘనంగా బతుకమ్మ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. బతుకమ్మ ఉత్సవాల ఏర్పాట్లలో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలన్నారు.విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేయాలని ఆ శాఖ అధికారులను ఆదేశించారు.మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పారిశుధ్య నిర్వహణ మెరుగ్గా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. మహిళలు అధిక సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొంటారు కాబట్టి ఎక్కువ సంఖ్యలో మహిళా పోలీసులను బందోబస్తుకు కేటాయించాలన్నారు. అదేవిధంగా తాగునీరు అందుబాటులో ఉండే విధంగా మున్సిపల్ అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. గ్రామాలలో కూడా బతుకమ్మ ఉత్సవ ఏర్పాట్లను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు జరగనున్న ఆలయాల వద్ద ప్రశాంతంగా సాగే విధంగా అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. సౌండ్ సిస్టం,టెంపరరీ టాయిలెట్స్, బ్యారికేడింగ్,తాగునీరు,పారిశుధ్య నిర్వహణ,తదితర ఏర్పాట్లను చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అదన కలెక్టర్ వెంకట్ రెడ్డి, డిఆర్ఓ వై.వి.గణేష్,డిఆర్డిఓ మేన శ్రీను,హనుమకొండ,పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్,డాక్టర్ నారాయణ,వివిధ శాఖల అధికారులు,వేద పండితులు పాల్గొన్నారు.

## రోడ్డుతో ఇబ్బందులు.. స్వచ్ఛందంగా మరమ్మత్తులు



**మల్యాల, సెప్టెంబర్ 15(మన వార్త ప్రతినిధి)**

మల్యాల కేంద్రంలోని మూడు బజార్ల ప్రాంతానికి చెందిన కాలనీవాసులు స్వచ్ఛందంగా రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టారు. కాలనీలోనికి వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతినడంతో వర్షపు నీరు నిలిచి రాకపోగలకు తీవ్ర ఇబ్బంది తలెత్తుతున్నట్టు కాలనీవాసులు పేర్కొన్నారు. దీంతో తల కొంత పోగుచేసి సుమారు రూ. 20 వేలు ఖర్చు చేసి రోడ్డుకు మరమ్మత్తులు చేస్తున్నట్లు స్థానికులు కుందారపు శంకర్, ముదాం శంకర్, ముదాం రాజం తదితరులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణలను పరిశీలించిన కలెక్టర్



**-మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసుకోవాలి...**
**-అన్నంపట్ల గ్రామ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులకు సూచించిన కలెక్టర్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం రోజు బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. గ్రామంలో ఎన్ని ఇండ్లు స్లాబ్ దశలో ఉన్నాయనీ , ఎన్ని ఇండ్లు లెంటల్ లెవల్ లో ఉన్నాయని సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. బేస్మెంట్ లెవల్ , లెంటల్ లెవల్ , స్లాబ్ లెవల్ వరకు పనులు పూర్తి అయిన 24 గంటల్లో హౌసింగ్ ఏ ఈ లు ఫోటో కాప్చర్ పూర్తి చేయాలని అన్నారు. కొన్ని చోట్ల ఫోటో కాప్చర్ లెట్ చేయడం జరుగుతుంది అలా జరగకూడదు అని అన్నారు. గ్రామంలో ఈరోజు స్లాబ్ వేసిన ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. ఎన్ని రోజుకు అయితుంది ఇంటి పనులు ప్రారంభించి అని లబ్దిదారుడిని అడిగారు. మేస్త్రీ కి ఎంత ఇస్తున్నావ్ , ఇటుక ఎంత కి కొనుగోలు చేసావ్ అని ఆరా తీశారు. ఇప్పటివరకు బేస్మెంట్ లెవల్ , లెంటల్ లెవల్ బిల్లు లు వచ్చాయా అని అడిగి తెలుసు కున్నారు. స్లాబ్ వరకు వచ్చి న వాటిని ఫోటో తీసి అప్లోడ్ చేస్తారని వారం రోజుల్లో బిల్లులు వస్తాయని లబ్ధిదారులకి తెలిపారు.మిగిలిన పనులు కూడా వేగంగా పూర్తి చేసుకోవాలి అని లబ్ది దారుడితో అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల కోసం డీట్ యాఫ్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



**-ప్రిన్సిపాల్ బీ.రమేష్...**

**జమ్మికుంట, సెప్టెంబర్ 15( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట ప్రభుత్ర డిగ్రీ కళాశాలలో తెలంగాణ స్కిల్ అండ్ నాలేడ్జీ సెంటర్ విభాగం ఆధ్వర్యంలో డీ ఈ ఈ టి యాఫ్ పై ప్రిన్సిపాల్ బీ.రమేష్ అధ్యక్షతన సోమవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ఉద్యోగాల కోసం డీట్ యాఫ్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. డీట్ యాఫ్ లో విద్యార్థులు తమ వివరాలను నమోదు చేసుకోవడం వల్ల విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు, వాటికి కావాల్సిన నైపుణ్యాల గురించి తెలుస్తుందన్నారు. డీట్ లో రిజిస్ట్రేషన్ నమోదు గురించి వివరించారు. డీట్ యాఫ్ లో విద్యార్థులు తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ కేసీ కో-ఆర్డినేటర్ కె. ఉమాకిరణ్ , వైస్ ప్రిన్సిపాల్ ఓదెలు కుమార్, రాజేంద్రం,గణేష్,అధ్యాపకులు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఇంజనీర్స్ దినోత్సవం



**గజ్వేల్ సెప్టెంబర్ 15 మన వార్త ప్రతినిధి**

జాతీయ సివిల్ ఇంజినీర్ల దినోత్సవం సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ సివిల్ ఇంజినీర్ల ఆధ్వర్యంలో మహనీయుడు భారత రత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్ర పటానికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన స్ఫూర్తిదాయక జీవితం మరియు ఇంజినీరింగ్ రంగానికి చేసిన అమూల్యమైన కృషిని స్మరించారు. విశ్వేశ్వరయ్య భారతదేశానికి ఆధునిక ఇంజినీరింగ్‌కు పునాది వేసిన మహానుభావులలో ఒకరని, ఆయన చూపిన మార్గదర్శకత్వం నేటికీ సివిల్ ఇంజినీర్లకు ఆదర్శప్రాయమని ఇంజినీర్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మునిసిపాలిటీ సివిల్ ఇంజినీర్లు సమాజ అభివృద్ధి, మౌలిక వసతుల సదుపాయాల మెరుగుదల, ప్రజల సంక్షేమం కోసం విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో మరింత కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమం లో ఇంజనీర్స్ యూనియన్ ప్రెసిడెంట్ నరేష్ , వైస్ ప్రెసిడెంట్ వినీత్ , సెక్రటరీ శ్రీకాంత్ లింగ ,ఇంజనీర్స్ శ్రీకాంత్ రేపాల, బాలాజీ , రాజశేఖర్ రెడ్డి , సుమంత్,సురేష్,సంజయ్ కుమార్ , విష్ణు , సాయి చరణ్, మురళి, అబ్దుల్ , నివేశ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు సకాలంలో పరిష్కరించాలి



**-కలెక్టర్ సందీప్ కుమార్..**
**-మొత్తం 185 దరఖాస్తుల రాక....**

**రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ – 15 (మన వార్త ప్రతినిధి)** ప్రజావాణి కు వచ్చే అర్జీలు సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ప్రజల నుంచి కలెక్టర్ సందీప్ కుమార్ ఝా దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం 185 దరఖాస్తులు వచ్చాయి.రెవెన్యూ 61, డీఆర్డీఏ కు 44, హౌసింగ్ శాఖకు 25, ఉపాధి కల్పన కార్యాలయం, ఎస్డీసీ కార్యాలయానికి 8 చొప్పున, విద్యా శాఖ, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 6 చొప్పున, జిల్లా పౌర సరఫరాల అధికారికి 5, ఎస్పీ, జిల్లా లైబ్రరీ సెక్రటరీ, జిల్లా వైద్యాధి కారికి మూడు చొప్పున, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఈడీఎంకు రెండు చొప్పున, జిల్లా సంక్షేమ అధికారి, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, ఏడీ ఎస్ ఎల్ ఆర్, డీఐఈఓ, సీపీఓ, సెస్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి, ఈఈ ఆర్ అండ్ బీ, ఎస్ఆర్ఆర్ టెంపుల్ ఈఓ వేములవాడకు ఒకటి చొప్పున వచ్చాయి.ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జెడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు మరమ్మత్తులు చేపించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు




**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 15 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని అనంతారం రహీంఖాన్‌పేట గ్రామం మధ్య కిలో మీటరున్నర బీటీ రహదారిపై వర్షాల వల్ల ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలు పడి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులను గురిచేశాయి.రెండు రోజుల క్రితం రోడ్డు మరమ్మత్తులు చేపించండి అంటూ ప్రజల ఆవేదన అని(మన వార్త పత్రికలో ఈ సమస్య ప్రస్తావించగానే)..అనంతారం గ్రామ కాంగ్రెస్ నాయకులు వెంటనే స్పందించారు."ప్రత్యేకంగా గ్రామ యువ నాయకుడు వొల్లాల వెంకటేశం ముందడుగు వేసి,ప్రజల ఇబ్బందిని గుర్తించి,తన సొంత ఖర్చుతోనే 20 ట్రిప్పుల మొరంతో గుంతలను పూడ్చించి రహదారిని మరమ్మతు చేశారు".దీంతో గ్రామ ప్రజలు,వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయన సేవాభావాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పుష్పలత–నాగయ్య,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్,పార్టీ నాయకులు మచ్చ ప్రభాకర్,కొండి కొప్పుల సుధాకర్,చొప్పరి నాగరాజు,మునిగంటి శ్రీకాంత్,చిన్న నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడే రాజన్నసిరిసిల్ల జిల్లా కేంద్రంలో మాదిగల ఆత్మీయ సమ్మేళనం



**-మాదిగల ఆత్మీయ సభను విజయవంతం చేయాలి జిల్లా కోర్ కమిటీ సభ్యుడు జింక శ్రీధర్....**

**వేములవాడ సెప్టెంబర్ 15 ( మన వార్త ప్రతినిధి)** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కే కన్వెన్షన్ లో మాదిగల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 16వ తేదిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ రాష్ట్ర గౌరవ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ మరియు గౌరవ శాసనసభ్యులకు నిర్వహించే ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వేములవాడ పట్టణంలోని మండల పరిషత్ ఆవరణంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడితూ రాజన్న సిరిసిల్ల జిల్లా మాదిగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రోజు మధ్యాహ్నం 12 గంటలకు అంబేద్కర్ విగ్రహం నుండి కే కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ వద్దకు ర్యాలీ నిర్వహించిన అనంతరం కే కన్వెన్షన్ లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన తెలంగాణ రాష్ట్ర మంత్రి అట్లూరి లక్ష్మణ్ కు మరియు శాసనసభ్యులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు, ఈ సమ్మేళన కార్యక్రమన్ని విజయవంతం చేయవలసిన బాధ్యత రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మాదిగ రక్త బాంధవులందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తెర దేవదాస్, బోయిన్పల్లి సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, కోర్ కమిటీ సభ్యులు బొడ్డు నారాయణ, జింక శ్రీధర్, గుడిసె మనోజ్ కుమార్, మల్లారం హరిష్, లక్కే దినాకర్, నేదురి రాజు తదితరులు పాల్గొన్నారు.

# షీ టీమ్స్,సైబర్ నేరాలపై అవగాహన




**మన వార్త సెప్టెంబర్ 15 (కోదాడ నియోజకవర్గ ప్రతినిధి )** సూర్యాపేట ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు కోదాడ సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కోదాడ పట్టణంలోని శ్రీ విద్యా ఐఐటి మరియు మెడికల్ అకాడమీ లో విద్యార్థిని విద్యార్థులకు షీ టీమ్స్,సైబర్ నేరాలపైన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.ఈ సందర్భంగా కోదాడ డివిజన్ షీటీమ్ ఎస్ ఐ మల్లేష్ మాట్లాడుతూ.. మహిళలపై వేధింపులు జరిగితే షీ టీం వాట్సాప్ నెంబర్ 8712686056 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు."టీ సేఫ్" యాప్ పై మహిళలు అవగాహన కలిగియుండాలని అన్నారు.వ్యక్తిగత సమాచారం,బ్యాంకు వివరాలు,ఏటీఎం పిన్ నెంబర్లు,సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు.

# స్వచ్ఛతా-హీ-సేవ పక్షోత్సవాలను విజయవంతం చేయాలి

**-స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాల పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్...**
**-రాష్ట్రంలో జిల్లాను ముందంజలో ఉంచాలి...**
**-సంబంధిత అధికారులను కోరిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**




**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి** స్వచ్ఛతా–హీ–సేవ 2025– స్వచ్ఛోత్సవాలని విజయవంతం చేయాలనీ, యాదాద్రి భువనగిరి జిల్లాను ముందంజలో ఉంచాలనిజిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను కోరారు.కేంద్ర త్రాగునీరు , పారిశుద్ధ్య మంత్రిత్వ శాఖ ఆదేశానుసారం సెప్టెంబర్ 17 వ తేదీ నుండి అక్టోబర్ 02 వ తేదీ వరకు స్వఛ్ఛోత్సవ్ అనే నినాదంతో "స్వచ్ఛతా హీ సేవ 2025" పక్షోత్సవాలని నిర్వహించడం జరుగుతుంది. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాల పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు.స్వచ్ఛతా హీ సేవ పక్షోత్సవాలలో భాగంగా శ్రమదానాలు , పిచ్చి మొక్కలు , గడ్డి మొక్కలు తొలగింపు , తడి పొడి చెత్త నిర్వహణపై ఇంటింటికీ అవగాహన కార్యక్రమాలు , వాడి పడేసిన వస్తువుల్ని కళాత్మకంగా తయారు చేసి పునర్వినియోగంలోకి తీసుకువచ్చే వస్తువుల్ని విద్యార్థులు , మహిళా సంఘం సభ్యులు , పంచాయతీ కార్యదర్శుల చేత తయారు చేయించడం , పారిశుద్ధ్య కార్మికులకి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం , రక్షణ కిట్లని పంపిణీ చేయడం , స్వచ్ఛతా ర్యాలీ స్వచ్ఛతా రన్ , స్వచ్ఛతా మానవ హారం , స్వచ్ఛతా ప్రతిజ్ఞ , స్వచ్ఛత పై వ్యాసరచన , కవిత , వక్తృత్వ పోటీలు నిర్వహించడం , చెత్త పేరుకుపోయిన , సమస్యాత్మక స్థలాలు గుర్తించి శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ శోభారాణి , జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ , జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి , హౌసింగ్ పిడి విజయ సింగ్ , జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో అత్యున్నత స్థానం గురువుకే దక్కుతుంది



**-14 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం..**

**చిన్న శంకరంపేట( సెప్టెంబర్ 15)( మన వార్తా ప్రతినిధి )** ప్రతి ఉన్నతమైన వ్యక్తి వెనుక ఒక గురువు ఉంటాడని తల్లి, తండ్రి, తర్వాత అంతటి గొప్ప స్థానాన్ని కలిగిన వ్యక్తి గురువేనని స్థానిక తహశీల్దార్ మాలతి అన్నారు,చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో స్థానిక మండల విద్యాధికారి పుష్పవేణి అధ్యక్షతన గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, మండలంలోని 14 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేసి వారిని శాలువా మెమెంటోలతో సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా స్థానిక తహశీల్దార్ మాలతి తో పాటు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎంత ఉన్నత స్థాయిలో ఉన్న వ్యక్తి అయినా దానికి గురువే కారణమని మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్యదేవోభవ అంటే తల్లి తండ్రి, తర్వాత అంత ఉన్నత స్థానం మళ్లీ గురువుకే దక్కుతుందని వారన్నారు, ఒక వ్యక్తి ఉన్నత స్థాయిలో ఉన్నాడు అంటే దానికి ఒక ఉపాధ్యాయుడి గొప్పతనమేనని అన్నారు, జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికుడు సమాజ దేవాలయానికి రక్షకుడు ఆయనే ఉపాధ్యాయుడు గురువు అని, బ్రహ్మ విష్ణు ఈశ్వర ముగ్గురు దేవుళ్ళతో గురువును సమానంగా చూడడం జరుగుతుందని గురువుకు అంతటి స్థానం ఉంటుందని ఈ సందర్భంగా గురువులను వారు కొనియాడారు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ మాలతి మండల విద్యాధికారి పుష్ప వేణి, తెలంగాణ మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ వాని, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డి, ఎస్ టి యు మండల అధ్యక్షులు సత్యనారాయణ, పిఆర్టియు మండల అధ్యక్షులు హరిబాబు, టి పి యు ఎస్ మండల అధ్యక్షులు శ్రీహరి, టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు ఫణీంద్ర చారి, ఎస్ జి టి యు మండల అధ్యక్షులు ప్రవీణ్, టిఆర్టిఎఫ్ అధ్యక్షులు విఠోబా, ఎల్ ఎఫ్ ఎల్ రాష్ట్ర నాయకుడు ప్రధానోపాధ్యాయుడు గాలయ్య,సాయి రెడ్డి, వేణు, ప్రసాద్, తోపాటు వివిధ పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట ప్రజలకు అందుబాటులో యూనియన్ బ్యాంక్ కస్టమర్ సర్వీస్ పాయింట్



**జమ్మికుంట, సెప్టెంబర్ 15(మనవార్త)** జమ్మికుంటలో యూనియన్ బ్యాంక్ కస్టమర్ సర్వీస్ పాయింట్ బ్యాంకు మేనేజర్ దొర స్వామి నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకు కస్టమర్ సర్వీస్ సెంటర్ ని కాత దారులు వినియోగించుకుని బ్యాంక్ సేవలు వినియోగించుకోగలరు అని అన్నారు.సమావేశం లొ బ్యాంకు ప్రతినిధి సమ్మెట అచ్యుత్, ఆర్డీఓ ఖేమ్ చంద్ , ఏరియా మేనేజర్ కిరణ్, ఖాతాదారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భీమేశ్వరాలయంలో అభివృద్ధి పనులను పరిశీలించిన రాజన్న ఆలయ ఈవో...



**వేములవాడ సెప్టెంబర్ 15 ( మన వార్త: ప్రతినిధి)** శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం, వేములవాడ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న తరుణంలో, భక్తులకు అనుబంధ ఆలయమైన భీమేశ్వరాలయంలో దర్శన సౌకర్యం కల్పించాలనే సంకల్పంతో చేపట్టిన అభివృద్ధి పనులను ఈ రోజు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఎల్. రమాదేవి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా భీమేశ్వరాలయం, విఐపి రోడ్డు, భీమేశ్వర సదన్, శంకర మఠం, వేదపాఠశాల వంటి పలు ప్రదేశాలను సందర్శించి జరుగుతున్న పనుల పురోగతిని సమీక్షించారు. వీరి వెంట ఆలయ ఇంజనీరింగ్ విభాగం సిబ్బంది మరియు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఘనంగా ఓరియంటేషన్ డే వేడుకలు




హనుమకొండ సెప్టెంబర్15(మనవార్త ప్రతినిధి): ఓరియంటేషన్ ప్రోగ్రాం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రోజున చింతగట్టు నందు గల ఎం టి ఆర్ గార్డెన్ నందు శివాని విద్యా సంస్థల ద్వితీయ సంవత్సర విద్యార్థిని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు పేరెంట్స్ మీటింగ్,ఓరియంటేషన్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీవీ యాంకర్,కార్పొరేట్ మోటివేటర్ కె. వి ప్రదీప్ ముఖ్యఅతిథిగా హాజరై. మాట్లాడుతూ నిజమైన గెలుపు అపజయాలను అధిగమించినప్పుడు వస్తుందనీ అన్నారు. అదేవిధముగా ప్రతి కఠిన పరిస్థితి నీ బలం పరీక్షించడానికి వస్తుంది.ప్రతి అనుభవం నీకు పాఠం, ప్రతి కష్టం నీకు గెలుపు పునాది అవుతుందనీ అన్నారు.నీ కష్టం నీ గెలుపుకి దారి,నీ ఆశయం నీకు దిక్సూచి అని చెప్పారు. కళాశాల సెక్రటరీ,కరస్పాండెంట్ తాళ్ళపల్లి స్వామి మాట్లాడుతూ ఒకసారి గెలవాలన్న సంకల్పం మనసులో పెనవేసుకుంటే, విజయానికి మరింత సమయం ఉండదు.జీవితంలో ప్రతి క్షణం, నిన్ను ముందుకు నడిపించే గెలుపు నీకు ఎదురు చూస్తుంది.అదే విధంగా ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులను,అధ్యాపకులను అలరింపజేసినయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ లు, డైరెక్టర్లు పాల్గొని అత్యున్నత ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న కూసాన వీరభద్ర



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 15 (మనవార్త ప్రతినిధి)
మండల పరిధిలో బాబు క్యాంప్ మాజీ ఎంపీటీసీ , టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం హైదరాబాదులోని చంద నగర్ నందు ఐ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ నందు గొట్టుముక్కుల సురేష్ సుప్రియ దంపతుల ముద్దుల కుమారుడు నూనేష్ మొదటి జన్మదిన వేడుకలకు హాజరై చిన్నారికి అక్షింతలు వేస్తూ ఆశీర్వదించిన కూసన వీరభద్రం. ఈ కార్యక్రమంలో గొట్టుముక్కల కోటేశ్వరరావు , కూసన దీపిక , గొట్టుముక్కల దశరథం దంపతులు , గొట్టిముక్కల తిరుపతయ్య , అనిత , బంధుమిత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

### రాబోవు రోజుల్లో కోదాడ నియోజకవర్గం లోని అన్ని పాఠశాలలో కంప్యూటర్ లాబ్స్ ఏర్పాటు చేస్తాం




మన వార్త సెప్టెంబర్ 15 (కోదాడ నియోజకవర్గ ప్రతినిధి)
కోదాడ పట్టణం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 25 లక్షల డి ఎం ఎఫ్ టి నిధులతో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ కంప్యూటర్ ల్యాబ్ ను సోమవారం ప్రారంభించినారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..పాఠ్యాంశాల బోధనలో ఏఐ(ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) విద్య అనుసంధానం చేయాలని నేటి పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులకు సాంకేతికత డిజిటల్ ఎడ్యుకేషన్ అవసరమని తెలిపారు. సాంకేతికత నైపుణ్యమైన విద్య కోసం పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థితికి ఎదగాలని కోరారు.ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి మాట్లాడుతూ..కోదాడ నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టుగా రెండు పాఠశాలల నందు 20 కంప్యూటర్ లు, ఒక ఆడియో విజువల్ స్క్రీన్ ల్యాబ్ ఏర్పాటు చేయడం జరిగినదని,ఇది విజయవంతం అయితే కోదాడ నియోజకవర్గం లోని అన్ని పాఠశాలలో కంప్యూటర్ లాబ్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ కంప్యూటర్ ల్యాబ్ ల ద్వారా విద్యార్థులు కంప్యూటర్ నాలెడ్జి పెంపొందించుకొని, ఇంటర్నెట్ ద్వారా సబ్జెక్టులు నేర్చుకుంటారని,నైపుణ్యమైన విద్యను అందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు..పాఠశాలలో సాంకేతికత విద్యాభివృద్ధికి జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి,చేస్తున్న కృషికి కోదాడ మండల విద్యాధికారి ఎండి.సలీం షరీఫ్ కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, ఎమ్మార్వో వాజిద్అలీ,కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పోషన్ బి పడై భి శిక్షణ తరగతులు



రామాయంపేట సెప్టెంబర్ 15 ( మన వార్తా ప్రతినిధి)
-ఐసిడిఎస్ సిడిపిఓ స్వరూప రాథోడ్ పర్యవేక్షణలో మూడు రోజులపాటు కొనసాగనున్న శిక్షణ తరగతులు...

రాష్ట్ర స్థాయి ఐసిడిఎస్ ప్రాజెక్టు శిక్షణలలో భాగంగా మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో రామాయంపేట సెక్టర్ లోని అంగన్వాడి టీచర్లకు శిక్షణ తరగతులు నేడు ఘనంగా ప్రారంభించారు, నేటి నుండి మూడు రోజులపాటు ఈ శిక్షణ కార్యక్రమాలు కొనసాగనున్నాయి , ఈ సందర్భంగా సీడీపీఓ స్వరూపా రాథోడ్ మాట్లాడుతూ రామాయంపేట ఐసిడిఎస్ క్లస్టర్ పరిధిలోని ఏడు మండలాలకు చెందిన 11 సెక్టర్లలో మొత్తం 280 సెంటర్లు ఉన్నాయని వాటికి సంబంధించిన 280 మంది అంగన్వాడీ టీచర్లలో 265 మంది హాజరయ్యారని సిడిపి.ఓ స్వరూప రాథోడ్ తెలిపారు. హాజరైన టీచర్లకు 'పోషణ్ బి పడై బి' కార్యక్రమంపై సూపర్వైజర్లు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ప్రోగ్రామ్ డైరెక్టర్ స్వరూప ఆధ్వర్యంలో సిడిపిఓ స్వరూప రాథోడ్ ప్రత్యేక పర్యవేక్షణ చేశారు. ట్రైనీలుగా సుజాంగ్, షైనీ సువర్ణ, సంధ్య, లక్ష్మి, శ్యామల తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీ టీచర్ల నైపుణ్యాలను పెంపొందించి సేవా కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడమే ఈ శిక్షణ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

## ఎస్.ఐ.ఆర్ నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి






-వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు సూచించిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి...
-2002 ఓటరు జాబితాను ప్రస్తుత జాబితా తో పోల్చాలి...

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి
స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ "ఎస్.ఐ.ఆర్" నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి. 2002 ఓటరు జాబితాను ప్రస్తుత జాబితా తో పోల్చాలన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై జిల్లా కలెక్టర్లతో సమీక్ష నిర్వహించిన సీఈఓ స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ "ఎస్.ఐ.ఆర్" నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ 2002 పై సోమవారం రోజు జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితాలో డూప్లికేట్ ఓట్లు , దొంగ ఓట్ల తొలగింపు కు 20 నుంచి 25 సంవత్సరాలకు ఒకసారి స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ "ఎస్.ఐ.ఆర్" చేయడం జరుగుతుందని , మన తెలంగాణ రాష్ట్రంలో 2002 లో ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై మాస్టర్ ట్రైనర్ల ద్వారా బూత్ స్థాయి సిబ్బందికి సంపూర్ణ అవగాహన కల్పించాలని అన్నారు. బీహార్ , మహారాష్ట్ర వంటి రాష్ట్రాల్లో ఇటీవల ఎస్.ఐ.ఆర్ చేయడం జరిగిందని అన్నారు. ఎస్.ఐ.ఆర్ నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్ డేటా ను 2025 ఎస్.ఎస్.ఆర్ డేటా తో కంపేర్ చేసుకోవాలని , ప్రతి బి.ఎల్.ఓ దగ్గర 2002 ఎస్.ఐ.ఆర్ , 2025 ఎస్.ఎస్.ఆర్ హార్డ్ కాపీలు ఉండాలని , ఈ రెండు జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో రిటర్నింగ్ అధికారి , ఏఈఆర్ఓ , డిప్యూటీ తహసిల్దారులు , బి.ఎల్.ఓ సూపర్వైజర్లతో రెగ్యులర్ గా సమావేశాలు నిర్వహించాలని , ప్రతిరోజు లక్ష్యాలను నిర్దేశించుకొని ఎస్.ఐ.ఆర్ చేపట్టేలా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి , రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి , జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ , ఎలక్షన్స్ సెల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### చిన్న రాయుని చెరువు వరదల్లో చిక్కుకున్న వృద్ధురాలిని ప్రాణాపాయం నుంచి రక్షించిన బిఆర్ఎస్ నాయకులు



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 15 మన వార్త :అల్వాల్ చిన్న రాయుని చెరువు వరదల్లో చిక్కుకున్న వృద్ధురాలిని రక్షించిన బిఆర్ఎస్ నాయకులు.నిన్న రాత్రి కురిసిన భారీ వర్షం కారణంగా అల్వాల్ చిన్న రాయుని చెరువు ఉప్పొంగి చుట్టుపక్కల ఇళ్లలోకి నీరు చేరింది. వరదలో చిక్కుకున్న కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురయ్యాయి. ఈ నేపథ్యంలో, ఒక వృద్ధురాలు వరద నీటిలో ఇరుక్కుపోయి బయటకు రావలేకపోయింది. సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు అక్కడికి చేరుకొని స్థానిక యువకుల సహకారంతో ఆ వృద్ధురాలిని సురక్షిత ప్రాంతానికి తరలించారు.నాయకుల ఈ చర్యను చూసి స్థానికులు అభినందనలు తెలిపారు. ప్రజలకు సహాయం చేయడంలో ఎప్పుడూ ముందుండే తాము ఇలాంటి పరిస్థితుల్లో పక్కనే ఉంటామని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.

*రైతులను ఆదుకోండి, వారికి సహాయంచేయండి.రైతులకు భోజన వసతిని ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు*

## పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 15( మనవార్త ప్రతినిధి ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని సొసైటీ కార్యాలయం వద్ద యూరియా బస్తాల కోసం రైతులు దూర ప్రాంతాల నుండి ఉదయాన్నే వచ్చి రాత్రి వరకు నీళ్లు లేక, తిండి లేక క్యూ లైన్ లో నిలబడి ఇబ్బంది పడటం చూసి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు, పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ వారికి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతే దేశానికి వెన్నుముక, రైతు లేనిదే రాజ్యం లేదు, రైతు ఆరుగాలం కష్టపడి ధాన్యం పండిస్తేనే మన నోట్లోకి ఐదు వేళ్ళు వెళతాయి. రైతు వ్యవసాయం చేయడం ఆపేస్తే మనం ఆకలి కేకలతో అలమటిస్తాం ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి ఎవరికి చేతనైనంతవరకు వారు రైతులకు సహాయం చేయాలని ఇది నా సమాజానికి చెప్పడమే కాకుండా ఆచరించి చూపించాలనే ఉద్దేశంతో గత 45 రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో, ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో సొసైటీ కార్యాలయాల వద్ద యూరియా బస్తాల కోసం రైతులు దూర ప్రాంతాల నుండి ఉదయాన్నే బయలుదేరి వచ్చి నీళ్ళు లేక, తిండి లేక రాత్రి వరకు క్యూ లైన్ లో వేచి ఉండి, అరిగోశ పడుతూ కష్టాలు పడటాన్ని చూసి చలించిపోయి ఈ పాల్వంచ మండల రైతుల కోసం ఏదైనా చేయాలనే ఉద్దేశంతో నాకు చాతనైనంతలో ఈ భోజన వసతిని ఏర్పాటు చేయడం జరిగిందని, నిత్యం తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మంచి చేయాలని చూసే కేసీఆర్, కేటీఆర్ గార్ల ఆశయాలకు అనుగుణంగా, మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తన్నీరు హరీష్ రావు, వద్దిరాజు రవిచంద్ర గార్ల ఇంద్ర దగ్గరికి దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు ఆకలికి అలమటించకూడదని వారు ఏర్పాటు చేస్తున్న భోజన సదుపాయాన్ని ప్రత్యక్షంగా చూసి నేను ఇక్కడ రైతుల కోసం ఈ భోజన వసతిని ఏర్పాటు చేయడం జరిగిందని, నేను చేస్తున్న ఈ కార్యక్రమాన్ని చూసి ఇంకొందరు దాతలు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రైతుల కష్టాన్ని గుర్తించి వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానని.అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియాను అందించాలని, యూరియా అందించడం చేతకాకపోతే గద్దె దిగిపోవాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంగ్రోత్ రంజిత్, మారుమూళ్ళ కిరణ్, కొత్తచెరువు హర్షవర్ధన్, పూజాల ప్రసాద్, ఆలకుంట శోభన్, అడపా సత్యనారాయణ, తోట లోహిత్ సాయి, పోసారపు అరుణ్, కుమ్మరికుంట్ల వినోద్, గోవాడ గుణ చరిత్, గజ్జల రితిక్, కొండే మనోజ్, కూరెళ్లి మురళి మోహన్, ఆలి, బర్ల క్రాంతి, కొమ్మలపాటి నిఖిల్, గద్దం శ్రీకాంత్, తోట సతీష్ తదితరులు పాల్గొన్నారు.

*ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల చెల్లింపు జాప్యంతో, కాలేజీల బంధు పిలుపు వలన*

## లక్షల మంది విద్యార్థుల్లోవారి తల్లితండ్రుల్లో ఆందోళన

-ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారత సంఘం అధ్యక్షుడు పొలాస నరేందర్....




వేములవాడ సెప్టెంబర్ 15 ( మన వార్త ప్రతినిధి) రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని ఏండ్ల నుండి విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్ షిప్స్ బకాయిలను చెల్లింపులో జాప్యం చేస్తుండడం వల్ల,పలు కాలేజీల యాజమాన్యాలు,విద్యార్థి సంఘాలు పలు మార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినప్పటికి ప్రభుత్వం స్పందించకపోవడం,బకాయిలు చెల్లించక పోవడంతో యాజమాన్యాలు మూకుమ్మడిగా కళాశాలను నేటి నుండి బంధు ప్రకటించడంతో,విద్యార్థుల బంగారు భవిష్యత్ అగమ్యగోచరంగా మారనున్నదని,విద్యార్థులు రోడ్డుపై పడే ప్రమాదం ఉందని,ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విషయంలో నేడు మళ్ళీ కళాశాల యాజమాన్యాలతో జరుపనున్న చర్చల్లో,వారి డిమాండ్స్ ను వెంటనే అంగీకరించి,వారికి చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్ షిప్స్ బకాయిలను చెల్లించి యధా విధిగా కళాశాలలు నడిచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని పొలాస నరేందర్ కోరారు. నేటి నుండి ఇంటర్,డిగ్రీ, ఇంజనీరింగ్,ఫార్మసీ, లా, మేనేజ్మెంట్,సహా అన్ని ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు కాలేజీల మూతకు, సెప్టెంబర్ 15 ఇంజనీర్స్ 'డే'ను బ్లాక్ డే గా నిర్వహించనున్నట్లు, నెల 21, 22, 23 న విద్యార్థులతో నగరంలో భారీ ధర్నా ను నిర్వహిస్తామని,కొన్ని కళాశాలల్లో జరుగనున్న పరీక్షలను వాయిదా వేస్తున్నట్లుగా,బంద్ నేపథ్యంలో అన్ని కాలేజీలకు తాళాలు వేస్తామని, యాజమాన్యాలు పత్రికల ద్వారా ప్రకటించడంతో,విద్యార్థులు, వారి తల్లి తండ్రులు ఆందోళన చెందుతున్న దృష్ట్యా, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల సమస్య జటిలం కాకుండా,నేడు మళ్ళీ కళాశాల యాజమాన్యాలతో రాష్ట్ర ప్రభుత్వం జరుపనున్న చర్చలు విజయవంతం కావాలని కోరుతూ, మునుముందు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయవద్దని నరేందర్ ప్రభుత్వాన్ని కోరారు.

### పత్రికా ప్రకటన

సోమిడి సురేందర్, తండ్రి వీరయ్య ,వయసు:34, గ్రామం బుజునూర్, మండలం: ఇల్లందకుంట, జిల్లా కరీంనగర్ వాసి అనునేను తేది: 04-09-2026 రోజున ఉదయం సమయంలో నేను ఇంటివద్ద నుంచి ద్విచక్ర వాహనంపై కరీంనగర్ కు వెళుతున్న సమయంలో బుజునూర్,ఇల్లంతకుంట మధ్యలో నా బ్యాగ్ నుండి ఎస్ ఎస్ సి, ఇంటర్ మెమోలు దారిలో ఎక్కడో పడిపోయినాయి. నా యొక్క ఎస్ ఎస్ సి మరియు ఇంటర్ మెమోలు ఎవరికైనా దొరికితే నా చిరునామాకు కు తెలుపగలరు.
సోమిడి సురేందర్,
తండ్రి వీరయ్య,
గ్రామం బుజునూర్,
మండలం: ఇల్లందకుంట,
జిల్లా కరీంనగర్,
సెల్ :9100450651.

# రామ్ చరణ్ పెద్ది సినిమాపై క్రేజీ అప్‌డేట్..




'గేమ్ ఛేంజర్' సినిమాతో ఈ ఏడాది పెద్దగా ఆకట్టుకోలేని రామ్‌చరణ్ ఇప్పుడు తన నెక్స్ట్ సినిమాతో మళ్ళీ మాస్‌ను ఉర్రూతలూగించేందుకు రెడీ అవుతున్నారు. ప్రస్తుతం చరణ్ 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపొందుతున్న 'పెద్ది' సినిమాలో నటిస్తున్నారు. ఇది ఒక విలేజ్ స్పోర్ట్స్ రివెంజ్ డ్రామాగా రూపొందుతోంది. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాను సతీష్ కిలారు వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో నిర్మిస్తున్నారు. ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో శరవేగంగా జరుగుతోంది. రామోజీ ఫిల్మ్ సిటీలో వేసిన భారీ సెట్స్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఇక కర్ణాటకలోని మైసూరు ప్రాంతంలో వెయ్యి మందికి పైగా డ్యాన్సర్లతో షూట్ చేశారు. జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో తెరకెక్కిన ఈ పాట సినిమాకే హైలైట్ కానుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రాన్ని రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా 2026, మార్చి 27న వరల్డ్ వైడ్‌గా విడుదల చేయాలని టీమ్ ప్లాన్ చేసింది. కాగా, దసరా పండుగ సందర్భంగా 'పెద్ది' నుంచి ఓ మ్యూజికల్ సింగిల్ విడుదల చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే రామ్‌చరణ్ ఆ పాటను విన్నట్టు, అది అద్భుతంగా ఉందని మెచ్చుకున్నట్టు సమాచారం. ఈ సినిమాలో హీరోయిన్‌గా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ నటిస్తుండగా, సంగీత దర్శకుడిగా ఏఆర్ రెహమాన్ పనిచేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ కు ప్రేక్షకుల నుంచి విపరీతమైన రెస్పాన్స్ వచ్చింది. ముఖ్యంగా రామ్‌చరణ్ క్రికెట్ షాట్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అయింది. కొంతమంది అంతర్జాతీయ క్రికెటర్లు కూడా దానిని రీ-క్రియేట్ చేయడంతో, సినిమా పట్ల ఆసక్తి మరింత పెరిగింది.


# సుధీర్ బాబు జటాధర థియేటర్లలోకి వచ్చే టైం ఫిక్స్




సక్సెస్, ఫెయిల్యూర్స్‌తో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్తున్న యాక్టర్లలో ఒకడు సుధీర్ బాబు . ఈ టాలెంటెడ్ యాక్టర్ ఈ సారి రూటు మార్చి సరికొత్త ప్రయోగంతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. సుధీర్ బాబు నటిస్తోన్న సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ జటాధర . వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్ తెలుగు, హిందీ బైలింగ్యువల్ సినిమాగా వస్తోంది. కాగా మేకర్స్ ఎన్నో రోజులుగా విడుదలపై నెలకొన్న డైలామాకు తెరదించారు. ఈ మూవీని నవంబర్ 7న తెలుగు, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రమోషన్స్ కూడా త్వరలో మొదలు కానున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. ఓ వైపు శివుడు మరోవైపు చేతిలో త్రిశూలాన్ని పట్టుకున్న సుధీర్‌బాబు, ఇంకోవైపు ఉగ్రరూపంలో కనిపిస్తున్న సోనాక్షి సిన్హా లుక్స్‌ను మేకర్స్ ఇప్పటికే విడుదల చేయగా.. సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. ఈ మూవీలో బాలీవుడ్ భామ సోనాక్షి సిన్హా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శిల్పా శిరోద్కర్ కీలక పాత్ర పోషిస్తోంది. సుధీర్ బాబు నటించిన హరోం హర, మా నాన్న సూపర్ హీరో సినిమాలు బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టాయని తెలిసిందే. దీంతో తన ఆశలన్నీ జటాధర సినిమాపైనే పెట్టుకున్నాడు. మరి ఈ సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ సుధీర్‌బాబుకు ఎంతలా కలిసొస్తుందో చూడాలి.

# హైజంప్ ఫైనల్లో అనిల్..

## ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్



టోక్యో: ప్రతిష్టాత్మక ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో భారత యువ అథ్లెట్ సర్వేశ్ అనిల్‌కుశారె అరుదైన ఘనత సొంతం చేసుకున్నాడు. ఆదివారం జరిగిన పురుషుల హైజంప్ విభాగంలో ఫైనల్‌కు అర్హత సాధించాడు. ఈ ఫీట్ అందుకున్న తొలి భారత అథ్లెట్‌గా అనిల్ నిలిచాడు. అర్హత రౌండ్‌లో గ్రూపు-బీ నుంచి పోటీపడ్డ 30 ఏండ్ల కుశారె 2.25 మీటర్ల ఎత్తు దూకి సంయుక్తంగా ఏడో స్థానంలో నిలిచాడు. ఓవరాల్‌గా రెండు గ్రూపుల నుంచి అనిల్‌కు తొమ్మిదో స్థానం దక్కింది. మంగళవారం హైజంప్ ఫైనల్ జరుగనుంది. ఇందులో 2.30 మీటర్ల క్వాలిఫయింగ్ మార్క్ లేదా 12 అత్యుత్తమ ప్రదర్శనలను పరిగణనలోకి తీసుకుంటారు. 2022లో కుశారె 2.27మీటర్లతో తన వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడు. మహారాష్ట్రలోని నాసిక్‌లోని సాధారణ రైతు కుటుంబానికి చెందిన అనిల్ చాలా కష్టపడి పైకి వచ్చాడు. పారిస్(2024) ఒలింపిక్స్‌కు అర్హత సాధించిన తొలి భారత హైజంపర్‌గా నిలిచిన ఈ యువ అథ్లెట్ తాజాగా ప్రపంచ అథ్లెటిక్స్‌లోనూ సత్తాచాటుతున్నాడు. మరోవైపు పురుషుల 10వేల మీటర్ల రేసులో గుల్వీర్‌సింగ్ 16వ స్థానంలో నిలిచి నిరాశపరిచాడు.

# నందిత అందాలకు ఎవరైనా పడిపోవాల్సిందే



తెలుగులో 13 సినిమాలు చేసినా కూడా ఈ చిన్నదానికి ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. ఇంతకూ ఈ ముద్దుగుమ్మ ఎవరో తెలుసు కదా.. ఆమె నందిత శ్వేతా. చాలా మంది ముద్దుగుమ్మలు అందం అభినయం ఉన్న అవకాశాలు అందుకోవడం కోసం చాలా కష్టపడుతూ ఉంటారు. అవకాశాల కోసం ఎదురుచూస్తున్న బ్యూటీలు ఇండస్ట్రీలో చాలా మంది ఉన్నారు వారిలో ఈ అమ్మడు ఒకరు. తెలుగులో 13 సినిమాలు చేసినా కూడా ఈ చిన్నదానికి ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. ఇంతకూ ఈ ముద్దుగుమ్మ ఎవరో తెలుసు కదా.. ఆమె నందిత శ్వేతా. ఈ చిన్నది.. తెలుగు, తమిళ్, కన్నడ భాషల్లో సినిమాలు చేసి మెప్పించింది ఈ అందాల భామ. ఎక్కడికి పోతావు చిన్నవాడా సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది ఈ బ్యూటీ. 2016లో వచ్చిన ఎక్కడికి పోతావు చిన్నవాడా సినిమా మంచి విజయాన్ని అందుకుంది. దాంతో నందిత శ్వేత పేరు మారుమ్రోగింది. ఈ సినిమాలో సెకండ్ హీరోయిన్ గా నటించి మెప్పించింది. ఆ తర్వాత ఈ అమ్మడికి వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. టాలీవుడ్ లో బ్యాక్ బ్యాక్ సినిమాలు చేస్తుంది. ఆతర్వాత శ్రీనివాస కళ్యాణం, బ్లఫ్ మాస్టర్, ప్రేమకథ చిత్రం 2 సినిమాల్లో నటించింది. కానీ మంచి హిట్ మాత్రం అందుకోలేకపోయింది. తెలుగుతో పాటు తమిళ్ లోనూ క్రేజీ ఆఫర్స్ కోసం ఎదురుచూస్తుంది ఈ వయ్యారి భామ. ఇక సోషల్ మీడియాలో రకరకాల ఫొటోలతో ఆకట్టుకుంటుంది నందిత. తాజాగా ఈ అమ్మడి ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి.

# మేఘనకు కాంస్యం.. షూటింగ్ ప్రపంచ కప్



నిన్బో(చైనా): ప్రతిష్టాత్మక షూటింగ్ ప్రపంచకప్‌లో భారత షూటర్ల పతక జోరు కొనసాగుతున్నది. ఆదివారం జరిగిన మహిళల 10మీటర్ల ఎయిర్ రైఫిల్ ఫైనల్లో యువ షూటర్ మేఘన సజ్జనార్ కాంస్య పతకంతో మెరిసింది. ఆఖరి వరకు హోరాహోరీగా సాగిన తుదిపోరులో మేఘన 230.0 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచింది. గత ఎనిమిదేండ్లలో మేఘనకు ఇది తొలి ప్రపంచకప్ పతకం కావడం విశేషం. ఇదే కేటగిరీలో జిన్లు పెంగ్(255.3, చైనా), డుస్టాట్ డెనెటె(252.6, నార్వే) వరుసగా స్వర్ణ, రజత పతకాలు కైవసం చేసుకున్నారు. తన దేశానికే చెందిన వాంగ్ జీఫి(254.8) స్కోరును అధిగమిస్తూ చైనా యువ సంచలనం పెంగ్ నయా ప్రపంచ రికార్డు నెలకొల్పింది. ఇదిలా ఉంటే భారత్ ఓ స్వర్ణం, కాంస్యంతో ఐదో స్థానంలో కొనసాగుతుంటే.. చైనా (3 స్వర్ణాలు, 4 రజతాలు, కాంస్యం) అగ్రస్థానంలో ఉంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com

## సిపిఐ నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే...



**-కుంభం అనిల్ కుమార్ రెడ్డి.**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 15 / మన వార్త జిల్లా ప్రతినిధి**

సిపిఐ నాయకులు సామల శోభన్ బాబు , భాస్కర్ కుటుంబాన్ని పరామర్శించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. సిపిఐ నాయకులు ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు , ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్ వాళ్ల తండ్రి సామల బాలయ్య (74) అనారోగ్యంతో ఈ నెల 7వ తేదీన చనిపోవడంతో సోమవారం రోజు భువనగిరి పట్టణం 29 వార్డు ప్రగతి నగర్ లోని శోభన్ బాబు ఇంటికి వెళ్లి అయన కుటుంబ సభ్యులు సామల వరలక్ష్మి , ఆకాంక్ష , కౌశిక్ లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్ , గనబోయిన వెంకటేష్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తి , మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు , గుర్రాల శీను , బిసుకుంట్ల సత్య నారాయణ , ఉపేందర్ చారి , మంద బాబు , ఖలీల్ , గుర్రాల శీను , బెండ శ్రీకాంత్ లయిక్ అహ్మద్ , సలావుద్దిన్ , జియాశ, రాజు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు.

## రోడ్డు మరమ్మత్తులు చేపించిన గ్రామ కాంగ్రెస్ నాయకులు



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 15 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలోని అనంతారం రహీంఖాన్‌పేట గ్రామం మధ్య కిలో మీటరున్నర బీటీ రహదారిపై వర్షాల వల్ల ఏర్పడిన పెద్ద పెద్ద గుంతలు పడి బస్సు సౌకర్యాలు నిలిపివేసినందున ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులను గురిచేశాయి.రెండు రోజుల క్రితం రోడ్డు మరమ్మత్తులు చేపించండి అంటూ ప్రజల ఆవేదన అని(మన వార్త పత్రికలో ఈ సమస్య ప్రస్తావించగానే)..అనంతారం గ్రామ కాంగ్రెస్ నాయకులు వెంటనే స్పందించారు."ప్రత్యేకంగా గ్రామ యువ నాయకుడు వొల్లాల వెంకటేశం ముందడుగు వేసి,ప్రజల ఇబ్బందిని గుర్తించి,తన సొంత ఖర్చుతోనే 20 ట్రిప్పుల మొరంతో గుంతలను పూడ్చించి రహదారిని మరమ్మతు చేశారు".దీంతో గ్రామ ప్రజలు,వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తూ ఆయన సేవాభావాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పుష్పలత-నాగయ్య,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లం శ్రీనివాస్,పార్టీ నాయకులు మచ్చ ప్రభాకర్,కొండి కొప్పుల సుధాకర్,చొప్పరి నాగరాజు,మునిగంటి శ్రీకాంత్,చిన్న నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


## ప్రాథమిక సహకార సంఘం ఇంచార్జ్ చైర్మన్ గా మొహమ్మద్ ఫయాజ్జొద్దీన్...



**రామాయంపేట సెప్టెంబర్ 15(మనవార్త ప్రతినిధి)**

రామాయంపేట ప్రాథమిక సహకార సంఘం పర్సన్ ఇంచార్జ్ చైర్మన్ గా అల్లాదుర్గ్ క్లస్టర్ ఆఫీసర్ మొహమ్మద్ ఫయాజ్జొద్దీన్, సోమవారం బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక సహకార సంఘం ను అన్నిరకాలుగా అభివృద్ధి చేయడానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఈఓ పుట్టి నర్సింలు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీతిరుమలనాథ స్వామి ఆలయంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ పురోహితుడు వెంకట రామ్మోహన్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఉయ్యాల పానపు సేవ నిర్వహిస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అక్కపల్లి రామ్ రెడ్డి, డైరెక్టర్లు బాజా రమేష్,ఎల్లా గౌడ్, కాకి రాజయ్య, తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఇంజనీర్స్ డే హౌసింగ్ ఎ ఈ ని సన్మానించిన తహసిల్దార్



**చేగుంట సెప్టెంబర్ 15 ( మన వార్తా ప్రతినిధి)**

ఇంజనీరింగ్ డే సందర్భంగా చేగుంట మండల హౌసింగ్ ఏఈ రియాజ్ ను తాసిల్దార్ శ్రీకాంత్, ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి లు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రముఖ సంఘ సేవకుడు కాంగ్రెస్ నాయకులు అయిత పరంజ్యోతి మాట్లాడుతూ,ఏ నిర్మాణం చేపట్టాలన్న ఒక ఇంజనీర్ అతి ముఖ్యమైన వ్యక్తి అని అలాంటి వ్యక్తులను సన్మానించుకోవడం చాలా సంతోషకరమని ప్రముఖ సంఘ సేవకుడు అయితపరంజ్యోతి అన్నారు, ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీకాంత్ తో పాటు అయిత పరంజ్యోతి, సంద్రగు రాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో హుజురాబాద్ విద్యార్థుల ప్రతిభ..



**జమ్మికుంట/హుజురాబాద్,సెప్టెంబర్15( మన వార్త ప్రతినిధి):**

ఇటీవల కరీంనగర్ పట్టణంలో జరిగిన సౌత్ ఇండియా ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్ పోటీలలో గ్లోబల్ శో టో కా న్ కరాటే డో ఇండియా హుజురాబాద్ విద్యార్థులు ప్రతిభ ప్రతిభ కనబరచి బహుమతులు సాధించారని జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు, బ్లాక్ బెల్ట్ కరాటే మాస్టర్ ఎస్కే జలీల్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ... కరాటే పోటీలలో అండర్ 12 లో ఎస్కే షాదుల్ల బాబా సిల్వర్ మెడల్, అండర్ 13 లో సిహెచ్ సాయి చరణ్ గోల్డ్ మెడల్, అండర్ 9లో ఎండి.అబ్దుల్ అమాన్ సిల్వర్ మెడల్, అండర్ 9 అమ్మాయిల విభాగంలో ఎండి తస్లీమ్ సిల్వర్ మెడల్, అండర్ 14 లో జున్ను కావ్య ,ఓ సన్నిహిత లు బ్రాంచ్ మెడల్స్ . అండర్ 14 లో గౌసియా ఫాతిమా. గోల్డ్ మెడల్ , అండర్ 7లో పి. వేదాంశీ గోల్డ్ మెడల్ సాధించారని అన్నారు.కాగా బహుమతులు సాధించిన విద్యార్థులను టాప్రా జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్ధన్, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు కొలిపాక సమ్మయ్య, కాంగ్రెస్ నాయకులు ఉప్పు శ్రీనివాస్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు ఖలీద్ హుస్సేన్ లు అభినందించారు.

## పెన్షన్ పెంపపై మెదక్ చేగుంట రహదారిపై ధర్నా రాస్తారోకో,..

**-తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన పెన్షన్ దారులు...**

**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 15 ( మన వార్తా ప్రతినిధి)** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నిటిని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని వయోవృద్ధులకు 2000 నుండి 4 వేలకు వికలాంగులకు 4000 పెన్షన్ 6000 కు పెంచుతామని హామీ ఇచ్చి




గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను మరిచిపోయిందని, ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలంటూ బిజెపి మండల అధ్యక్షులు రాజు డిమాండ్ చేశారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో చేగుంట మెదక్ రహదారిపై ఎమ్మార్పీఎస్, బిజెపి, వీహెచ్పీఎస్ ల ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, మండల నలుమూల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి ధర్నా రాస్తారోకో చేపట్టారు, అనంతరం ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు, తహశీల్దార్ మాలతికి వినతి పత్రాన్ని అందజేశారు, ఈ సందర్భంగా బిజెపి మండల శాఖ అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సుమారు రెండు సంవత్సరాలు గడిచిన ఎన్నికల పెన్షన్ల విషయంలో ఇచ్చిన హామీని నెరవేర్చలేదని, మహిళలకు వృద్ధులకు వికలాంగులకు చెల్లిస్తానన్న పెన్షన్ వెంటనే అమలు చేసి పెన్షన్లు అందించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చడం లేదని ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీలన్నింటిని కూడా నెరవేర్చాలని వారు డిమాండ్ చేశారు పెన్షన్ల విషయంలో జాప్యం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర ప్రభుత్వం మెడల్వంచైనా పెన్షన్లు అందించే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపట్టి పెన్షన్లు అందించేందుకు కృషి చేస్తామని వారన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు మురళి బిజెపి మండల అధ్యక్షులు రాజు వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు గోపాల్, బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు మంజుల,చిప్ప కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## రామాయంపేట,సిద్దిపేటకు రాకపోకలు ప్రారంభం



**నిజాంపేట సెప్టెంబర్ 15( మన వార్తా ప్రతినిధి )**

నిజాంపేట మండలం నందిగామ గ్రామ శివారులో గల బ్రిడ్జి గత 15 రోజుల క్రితం కృంగిపోవడంతో మెదక్ నుండి సిద్దిపేట కు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో ఆర్ అండ్ బి అధికారులు ప్రత్యామ్నాయంగా తాత్కాలిక రోడ్డు వేసి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువచ్చి వాహనాల రాకపోకలను ప్రారంభించామన్నారు.ఈ సందర్భంగా ఎస్ఐ రాజేష్ మాట్లాడుతూ నందిగామ గ్రామం వద్ద భారీ వర్షాల కారణంగా బ్రిడ్జి కల్వర్టు కుంగిపోవడంతో గత 20 రోజుల నుండి రామాయంపేట నుండి సిద్దిపేటకు రాకపోకలు నిలిచిపోగా ప్రత్యామ్నాయంగా ఆర్ అండ్ బి అధికారులు తాత్కాలిక రోడ్డు అందుబాటులోకి తీసుకువచ్చి రాకపోకలను ప్రారంభించి ప్రయాణికుల సౌకర్యార్థం తాత్కాలిక బ్రిడ్జి ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కావున కొత్త బ్రిడ్జి నిర్మించేంతవరకు వాహనదారులు తాత్కాలిక బ్రిడ్జి పైనుండి వాహనదారులు నెమ్మదిగా వెళ్లాలని ఆదేశించారు.అలాగే రోడ్డు మరమ్మతులకు సహకరించిన మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు,స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,లకు, మండల గ్రామ ప్రజలు ప్రయాణికులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి,ఆర్అండ్ బి అధికారి రాయపాటి, గ్రామ కార్యదర్శి యాదవ లక్ష్మి,మాజీఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,విద్యుత్ ఏఈ గణేష్,లైన్మెన్ రాజేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,పంజా మహేందర్,నసీరుద్దీన్, అంజిరెడ్డి,రుషికేష్,చందు,బిజెపి కిషన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్,బిఆర్ఎస్ మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థం తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసిన ఎక్సైజ్ అధికారులు

**జహీరాబాద్, సెప్టెంబర్ 15 (మన వార్త):** నిషేధిత మత్తు పదార్థం తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు జహీరాబాద్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పత్రిక ప్రకటనలో తెలిపారు. సిఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి మెదక్ మరియు సంగారెడ్డి జిల్లా డిప్యూటీ కమీషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆదేశానుసారం జహీరాబాద్ నియోజకవర్గం చిరాగ్ పల్లి ఎక్సైజ్ చెక్ పోస్ట్ వద్ద సోమవారం వాహనాలను తనిఖీ చేశారు. అందులో భాగంగా గోవా వైపు నుండి హైదరాబాద్ వైపు వస్తున్న డిఎల్ 10 సిపి 8245 కారును తనిఖీ చేయగా 8 గ్రాముల నిషేధిత మత్తు పదార్థం చరస్ లభించింది. కారులో చరస్ తరలిస్తున్న అమర్ జిత్ రాథీ అనే డిల్లీ ప్రాంత వ్యక్తిని, కారును అదుపులోకి తీసుకుని, మత్తు పదార్థాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## మురుగు నీటిని శుభ్రం చేయాలి...



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 15 మన వార్త :**అల్వాల్ దుర్గా వైన్స్ పక్క వీధిలో ప్రజలకు జీవన మృత్యువులా మారింది. ప్రతిరోజూ ఇక్కడ మద్యం తాగినవారు మూత్ర విసర్జన చేయడం, చెత్తను పారేయడం వల్ల అసహ్యకర వాతావరణం నెలకొంది. పక్కనే ఆటో స్టాండ్ ఉండటంతో కార్మికులు కూడా ఈ దారుణానికి పాల్పడుతున్నారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర అసౌకర్యాలు ఎదుర్కొంటున్నారు.సమస్య తీవ్రత ఆపక్కనే ఇళ్లు ఉండడంతో మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు అత్యంత ఇబ్బందులు పడుతున్నారు.సమీపంలోని దేవాలయానికి వచ్చే భక్తులు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.చెత్త కుప్పలు వల్ల దుర్వాసన వ్యాపించి గాలి కూడా కలుషితం అవుతోంది.వర్షాల కారణంగా మురుగు నీరు నిల్వ ఉండి దోమలు,ఈగలు విపరీతంగా పెరిగి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంది.స్థానికుల వాపోశాలు ప్రాంత ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసి చెత్తను ఎత్తుకెళ్లడం లేదు. వారం వారం పేరుకుపోయిన చెత్తతో వాసన భరించలేని స్థితి. పైగా మద్యం తాగేవారు పక్కనే మూత్రం చేసి అసహ్యకర పరిస్థితులు సృష్టిస్తున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు తరచుగా జ్వరాలు, అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు అని నివాసితులు వాపోయారు. కాలనీ మహిళ మాట్లాడుతూ.మా ఇళ్లలో కిటికీలు కూడా తెరవలేము. అంతటి దుర్వాసన వస్తోంది. కాలుష్యం వల్ల చిన్నపిల్లలకు శ్వాసకోశ సమస్యలు వస్తున్నాయి. ఇంత దారుణ పరిస్థితిని GHMC అధికారులు గమనించకపోవడం మాకు బాధగా ఉంది అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజల డిమాండ్లు వెంటనే చెత్తను ఎత్తుకెళ్లాలి.గల్లీలోని మురుగు నీటిని శుభ్రం చేయాలి.మద్యం తాగేవారిని అడ్డుకునేందుకు పోలీసు పర్యవేక్షణ పెంచాలి.మూత్ర విసర్జన కోసం ప్రత్యేక యూరినల్ డబ్బాలు ఏర్పాటు చేయాలి.శాశ్వత పరిష్కారానికి GHMC చర్యలు తీసుకోవాలి.ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి దోమలు, ఈగలు పెరిగి డెంగీ, వైరల్ ఫీవర్ వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంది.మరింత దారుణంగా మారుతుంది.ఈ సమస్యను తక్షణమే పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని ప్రజలు హెచ్చరిస్తున్నారు. కార్పొరేటర్, GHMC అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు వెంటనే చర్యలు తీసుకొని శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.

# బాధ్యత రాహిత్యం ప్రభుత్వం..



**-ఎంపీ ఈటల రాజేందర్...**

**జమ్మికుంట,/హుజురాబాద్,సెప్టెంబర్ 15( మన వార్త ప్రతినిధి):** 25 ఏళ్లుగా నేను ఎన్నో ప్రభుత్వాలు చూసాను కానీ ఇంతట బాధ్యత రాహిత్యం ఇప్పుడే చూస్తున్నాను,ఈ ప్రభుత్వ మాటలకు చేతలకు పొంతనలేదు.అదరగొట్టి బ్రతుకుతున్నారు.గారెడి చేసి, మీడియా మేనేజ్ చేసి,ఓవర్ లాపింగ్ టెక్నిక్ తో నెట్టుకు వస్తున్నారు. మీ డొల్లతనం ఇప్పటికే బయటపడింది. గ్రామీణ ప్రజలకు కూడా తెలిసిపోయింది. విద్యార్థి లోకం బలిపీఠం ఎక్కినట్టు ఉంది. విద్యావ్యవస్థ ఖతం అయిపోతున్నట్టు ఉంది.9 వేల కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలున్నాయి.రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో విద్యార్థుల పరిస్థితి కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక పోయినట్టు ఉందని హుజురాబాద్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారు.తెలంగాణ వ్యాప్తంగా ఇంటర్మీడియట్ డిగ్రీ పీజీ ఇంజనీరింగ్ విద్యార్థులకు ప్రభుత్వం అందించే ఫీజు రియంబర్మెంట్ అందడం లేదు.గత ప్రభుత్వం రెండు సంవత్సరాలు, కొత్త ప్రభుత్వం వచ్చాక ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు. సంవత్సరానికి దాదాపు 3 వేలకోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్మెంట్ ఖర్చు అవుతాయి.ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఫీజులు చెల్లిస్తుంది అవి అందుతున్నాయి కానీ,గత నాలుగేళ్లుగా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు మాత్రం చెల్లించడం లేదు.9 వేల కోట్ల రూపాయలు పెండింగ్ ఉన్నాయి. ప్రభుత్వం నుంచి ఫీజు రియంబర్స్మెంట్ రాలేదు కాబట్టి విద్యార్థుల దగ్గరే ఫీజులు వసూలు చేస్తున్నారు.ఫీజు రియంబర్స్మెంట్ తో చదువుకుంటున్నారని తల్లిదండ్రులు అనుకుంటే,సలహాలు అక్కరలేదు అంటే నువ్వు అన్న చేయి. నువ్వు చెయ్యావు సలహాలు తీసుకోకపోతే ఎలా అని ప్రశ్నించారు.కవిత చేసిన వ్యాఖ్యలపై అడిగిన ప్రశ్నకు.నన్ను పంపించి వాళ్ళు ఏం సాధించారు. ఎవరు పరిస్థితి ఏమయ్యిందో చూస్తున్నాం. భూలోకంలోని నరకాన్ని అనుభవించాను. నన్ను పెట్టిన బాధ హుజురాబాద్ కి తెలిసినంతగా ఇంకెవరకు తెలుసు.9 నెలలు ఎన్నికలు కొట్లాడాను. గ్రూప్ 1 పరీక్షలో అవకతవకలు జరిగాయని కొన్ని వందలసార్లు నిరుద్యోగులు రోడ్లు ఎక్కారు. ఒక నిరుద్యోగి ఆరేళ్లు పదేళ్లు.. అరటి పండ్లు తిని.గెస్ట్ లెక్చరర్లలకు ఆరు నెలలుగా జీతాలు లేవు. వారికి ఆటోమేటిక్ గా రెన్యువల్ కావాలి,12 నెలల జీతాలు ఇవ్వాలని కొట్లాడాను. 8 నెలలు జీతం ఇస్తే ఎలా బ్రతకాలి. వీరంతా మన బిడ్డలు అని మర్చిపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే బోడిగ శోభ, గౌతంరెడ్డి, బండి కళాధర్, వెంకట్ రెడ్డి, సంపత్ రావు, సురేందర్ రెడ్డి , తిరుపతి రెడ్డి, కరుణాకర్, సురేందర్ రాజు, సుదర్శన్ రెడ్డి, శ్రీరామ్ శ్యాం, తిరుపతి, కరుణాకర్, రత్నాకర్, సుమన్,నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల లో ఘోర రోడ్డు ప్రమాదం



**చేవెళ్ల సెప్టెంబర్ 14:మన వార్త ప్రతినిధి**

చేవెళ్ల మండలం లోని షాబాద్ రోడ్డులో కందవాడ చౌరస్తా సమీపంలో బైక్ ను ఢీ కొట్టిన లారీ, అక్కడికక్కడే వ్యక్తి మృతి చెందడం జరిగింది చనిపోయిన వ్యక్తి మొయినాబాద్ మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన వడ్డే మల్లేష్ గా గుర్తింపు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు...

# సమాజ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర కీలకం..

**- బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ డే వేడుకలు..**




**జమ్మికుంట/హుజురాబాద్, సెప్టెంబర్ 15( మన వార్త ప్రతినిధి):** సమాజ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని బ్రహ్మకుమారీలు కల్పన, శ్రీవాణిలో అన్నారు. హుజరాబాద్ పట్టణంలో సోమవారం ప్రజాపిత బ్రహ్మకుమారీ స్ సంస్థ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఇంజనీర్లను పట్టణంలోని సంస్థ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశంలో సెప్టెంబర్ 15న ఇంజనీర్స్ డే గా జరుపుకుంటారని తెలిపారు. దేశ అభివృద్ధికి ఇంజనీర్లు చేసిన కృషిని, వారు చేసిన సేవలను గుర్తించడమే ఈరోజు ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ, సంస్థ సభ్యులు రాజయ్య, ఈశ్వరయ్య, కొమురవెల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపల్ ఇంజనీర్ వికాస్ ని సన్మానించిన వాసవి వనిత క్లబ్ సభ్యులు...




**జమ్మికుంట, సెప్టెంబర్ 15(మనవార్త)** జమ్మికుంట వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షుల వారి ఆదేశాలమేరకు ఇంజనీర్స్ డే సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ ఇంజనీర్ వికాస్ ని వాసవి వనిత క్లబ్ జమ్మికుంట వారు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలొ వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు స్వామిశెట్టి అఖిలాండం,సెక్రటరీ నూక సంధ్యారాణి,ట్రెజరర్ దోమకుంట్ల జ్యోతి మరియు వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయునికి ప్రశంసలు...




**జమ్మికుంట,సెప్టెంబర్ 15, మన వార్త ప్రతినిధి ):** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణానికి చెందిన యేబుషి శ్రీనివాస్ కు ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు వచ్చిన సందర్భంగా పలువురు ఆయనకు ప్రశంసలు తెలిపారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు సాబీర్, పొనగంటి నిఖిల్ లు ఆయనకు ప్రశంసలు తెలిపారు. హుజూరాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ ఓడితల ప్రణవ్ లు శుభాకాంక్షలు తెలిపారు. చదువుతో పాటు ఆనందాన్ని అందిస్తూ, చదువు ఒడిలో ఒదిగే గొప్ప వ్యక్తి ఉపాధ్యాయుడు అని సాబీర్, నిఖిల్ లు కొనియాడారు.

# ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు



**వేములవాడ సెప్టెంబర్ 15 ( మన వార్త ప్రతినిధి )** ఇంజనీరింగ్ పితమహుడు సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదిన సందర్భంగా జిల్లాలోని ఇరిగేషన్, మిషన్ భగీరథ, పంచాయత్ రాజ్, రోడ్డు మరియు భవనాలు, మరియు గృహ నిర్మాణ (హౌజింగ్) శాఖల నుండి అధికారులు, ఉద్యోగస్తులు పాల్గొని మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి ఘన నివాళులు అర్పించడం జరిగింది, ముఖ్య అతిథులుగా పాల్గొన్న టీ.జి.ఓ సంఘ జిల్లా అధ్యక్షులు సమర సేన్, కార్యదర్శి సయ్యద్ జబి, టీ.ఎన్.జి. ఓ కార్యదర్శి సుదర్శనం పాల్గొన్నారు,ఈ సందర్భంగా వచ్చిన అధికారులు నాయకులు మాట్లాడుతూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారు దేశ నిర్మాణం కోసం చేసిన సేవలు, అయన నిర్మించిన కట్టడాలు, సాగునిటీ, తాగునిటీ తదితర ప్రాజెక్టుల నిర్మాణం, అయనకున్న పట్టుదల, నిజాయితీని ప్రపంచం గుర్తించిన మేధావి, భారత రత్న సాధించిన గొప్ప వ్యక్తిని స్మరించుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని, ఇంజనీరింగ్ శాఖల అభివృద్ధిలొ ప్రతి ఒక్కరు తమవంతుగా కృషి చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలొ వివిధ శాఖల నుండి అధికారులు ఈ ఈ,లు కిషోర్, జానకి మేడం, ముజహిద్ అన్వర్, సుదర్శన్ రెడ్డి, డి ఈ ఈ,లు రవికుమార్, శాంతయ్య, వరప్రసాద్, మరియు ఏఈఈ లు, ఎం. వెంకట్ రెడ్డి, బి.శ్రీకాంత్, బి.సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే..



**జమ్మికుంట/ హుజూరాబాద్, సెప్టెంబర్ 15( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ ఇల్లంతకుంట మండలంలోని వలు గ్రామాలలో వివిధ కారణాలవల్ల మృతి చెందిన కుటుంబాలను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సోమవారం పరామర్శించారు. రాచపల్లి కి చెందిన ఆరెల్లి రమేష్ అమ్మ మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే బూజునూర్ లోని స్వామి, చేరాలు కుటుంబంతో పాటు విష్ణు, సరిగమల రమేష్ కుటుంబాలను మరిపెల్లిగూడం లో బండారి రాజు కుటుంబాలను పరామర్శించారు. తమ పార్టీ కుటుంబ సభ్యులకు ఎలాంటి ఆపద వచ్చిన అందుబాటులో ఉంటానని, వారికి అన్ని విధాల సహాయ సహకారాలు ఎప్పటికీ అందిస్తానని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వెంట కే డీసీసీ వైస్ చెర్మన్ పింగిళి రమేష్ , మాజీ మార్కెట్ చెర్మన్ సత్యనారాయణ రావు మాజీ ఎంపిపి సరిగోముళ్ళ వెంకటేష్ చొక్కా రంజిత్ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## మృతుల కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి, మల్కాజిగిరి ఎంపీ ఈటల



**వీణవంక, (సెప్టెంబర్ 15, మనవార్త విలేకరి):** కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరు గ్రామంలో మృతి చెందిన బిజెపి నాయకుడు మహమ్మద్ అఖిల్ ను సోమవారం మాజీ మంత్రి, ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ పార్థివదేహానికి నివాళులు అర్పించి ఆయన అంతిమ యాత్రలో పాల్గొన్నారు. అనంతరం ఇల్లంతకుంట మండలం పాతర్లపల్లి గ్రామంలో ఇటీవల మృతి బైరెడ్డి వెంకటమ్మ కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఆయన వెంట పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వెంటనే పెన్షన్లు పెంచాలి



**మొయినాబాద్ సెప్టెంబర్ 15:మన వార్త ప్రతినిధి**

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18నెలలు గడుస్తున్న వృద్ధులకు వితంతువులకు పెన్షన్లు పెంచని ప్రభుత్వం తక్షణమే పెన్షన్ లను పెంచాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కోడిగారి మహేందర్ పేర్కొన్నారు. సోమవారం మొయినాబాద్ మండల పరిధిలోని తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, విహెచ్పిఎస్ పిలుపు మేరకు మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కోడిగారి మహేందర్ మాదిగ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధులకు వితంతువులకు పెన్షన్లు పెంచుతామని ఇచ్చిన హామీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అర్హులైన వృద్ధులకు వితంతువులకు ప్రభుత్వం వెంటనే పెన్షన్లు పెంచి మంజూరు చేసి ఆదుకోవాలని తెలియజేస్తూ మండల డిప్యూటీ తహశీల్దార్ విజయ్ కుమార్ ను కలిసి వినతి పత్రం ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పి అధ్యక్షులు చేవెళ్ల ఇన్చార్జి క్యాసారం శంకర్ రావు మాదిగ,ఉపాధ్యక్షులు దరుగుపల్లి రాజు, మల్లని మహేష్ మాదిగ, బోడ బిక్షపతి మాదిగ, జీనుకుంట అనిల్ దీప్ కుమార్ మాదిగ, తొండుపల్లి మహేందర్ మాదిగ, కోళ్ల శివ,వినోద, జయమ్మ,పెంటమ్మ, కమలమ్మ, రాములు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అవోపా ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ ఇంజనీర్ల దినోత్సవం



**జమ్మికుంట, సెప్టెంబర్ 15(మనవార్త)** జమ్మికుంట పట్టణంలో ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో జాతీయ ఇంజనీర్ల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ ఇంజనీరింగ్ రంగాలలో పనిచేస్తున్న యువ ఇంజనీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేటి సమాజంలో ఇంజనీర్లుగా సేవలు అందిస్తున్న చందా సాయి,చిదురాల నిశాంత్,బాదం సూరజ్ జమ్మికుంట అవొపా ఆధ్వర్యంలో అధ్యక్షులు ఆకినపెల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అవొపా అధ్యక్షులు ఆకినపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి సమాజంలో ఇంజనీర్ల సేవలు మరువలేనివని, ప్రతి ప్రాంతం, దేశం అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర వెలకట్టలేని అని అన్నారు. ఈ కార్యక్రమంలో అవొపా నాయకులు, సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.